RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బ్ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 161 పేజీలు: 08 బుధవారం26 నవంబర్2025



## నన్ను టచ్ చేస్తే దేశాన్నే

# షేక్ చేస్తా

ప్రజా గొంతుక డెస్క్ బెంగాల్‌లో మీరు నన్ను లక్ష్యంగా చేసుకుని, నా ప్రజలపై జరిగే ఏదైనా దాడిని వ్యక్తిగత దాడిగా భావిస్తే, తాను మొత్తం దేశాన్ని కదిలిస్తానంటూ మమత వ్యాఖ్యానిచారు. ఎన్నికల తర్వాత తాను మొత్తం దేశాన్ని పర్యటిస్తానన్నారు. ఇవాళ బొంగావ్‌లో జరిగిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) వ్యతిరేక ర్యాలీలో ప్రసంగిస్తూ తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి.. ఎన్నికల సంఘానికి ఓటర్ల జాబితాలో ఒక్క పేరును కూడా తొలగించే అధికారం లేదన్నారు. దీనిపై భయపడొద్దంటూ ప్రజలకు హామీ ఇచ్చారు

## దీక్షలో ఉంటే సెలవులు తీసుకోండి

ప్రజా గొంతుక డెస్క్ పోలీసులు మతపరమైన దీక్షలో ఉంటే సెలవులు తీసుకోవాలని డ్యూటీలో ఉండకూడదు అని తెలంగాణ పోలీసు శాఖ ఆదేశాలు జారీ చేసింది. డ్యూటీలో ఉండగా నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా కంచన్ బాగ్ ఎస్సైకి మెమో జారీ చేసింది.పోలీసు శాఖ నిబంధనల ప్రకారం పోలీసులు జట్టు, గడ్డం పెంచుకోకూడదని, సివిల్ డ్రెస్ లో డ్యూటీ చేయకూడదని స్పష్టం చేసింది.

## ప్రతి మహిళకు రూ. 60 వేలు ఇవ్వండి



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ప్రభుత్వం హామి ఇచ్చినట్లు.. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఇవ్వాల్సిన రూ. 60 వేలు ఇచ్చి సారె పెట్టాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కాగా, మహిళా సంఘాలు రూ. 25 వేల కోట్ల రుణాలు తీసుకుంటే.. అందులో రూ. 5 వేల కోట్లు మాత్రమే వడ్డీలేని రుణం వస్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 పైసలు ఇస్తూ 80 పైసలు ఎగ్గొడుతోందని ఆరోపణలు గుప్పించారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ప్రకారం రూ. 25 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా పట్టణ ప్రాంత మహిళలకు అటు చీర లేదు.. ఇట వడ్డీలేని రుణాలు లేవని మండిపడ్డారు. ప్రతి పండగ సమయంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు ఇస్తే.. రేవంత్ రెడ్డి మాత్రం ఓట్లు వచ్చినప్పుడల్లా పథకాలు ఇస్తున్నారంటూ ఎద్దేవా చేశారు

## అయోధ్య రామాలయంపై

# కాషాయ జెండా

## ఎగురవేసిన ప్రధాని మోదీ

ప్రజా గొంతుక డెస్క్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలోని రామమందిరంపై కాషాయ జెండాను ఎగురవేశారు. ఈ చర్యతో ఆలయ నిర్మాణం అధికారికంగా పూర్తయినట్లుగా ప్రకటించారు.ధర్మ ధ్వజం' అని పిలిచే ఈ పది అడుగుల ఎత్తైన జెండాపై సూర్యుని చిత్రం, 'ఓం' అక్షరాలు, కోవిందార వృక్షం చిత్రం ఉన్నాయి.ఈ పవిత్ర జెండా గౌరవం, ఐక్యత, సాంస్కృతిక కొనసాగింపు సందేశాన్ని అందిస్తుందని, ఇది రామరాజ్య ఆదర్శాలను ప్రతిబింబిస్తుంది అని ప్రధానమంత్రి కార్యాలయం ముందుగా ఒక ప్రకటనలో తెలిపింది.







## బంగ్లాల కోసం మేము అధికారంలోకి రాలే...

ప్రజా గొంతుక డెస్క్ పంజాబ్‌లో తాము నిజాయితీగా ప్రభుత్వాన్ని నడుపుతున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.తాము పెద్దపెద్ద బంగ్లాలు నిర్మించుకోవడం కోసం రాలేదని అన్నారు.

## పంచ సూత్రాలు కాదు..

# పంచ మోసాలు



ప్రజా గొంతుక డెస్క్ ఏపీలోని కూటమి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తోంది పంచ సూత్రాలు కాదు.. పంచ మోసాలు అని రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ వైయస్ షర్మిలా అన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం26 నవంబర్2025

# మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వ పెద్దపీట



మాచారం గ్రామంలో 'ఇందిరా మహిళ శక్తి' చీరల పంపిణీప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అమ్రాబాద్ మండలంలోని మాచారం గ్రామంలో మంగళవారం మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ, సీబీఎం ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి డాక్టర్ అనురాధమ్మ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోరే రేణయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.రేణయ్య మాట్లాడుతూ, మహిళా సంఘాలను దృఢపరిచే దిశగా ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు మహిళల చేత నిర్వహణ, మహిళల స్వయం సహాయక సంఘాలకు వడ్డీరహిత రుణాల మంజూరు వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మహిళా సంఘాలకు రూ.304 కోట్ల వడ్డీ లేని రుణాలను విడుదల చేయడం మహిళలకు పెద్ద ఊతమని చెప్పారు. దీనికి గాను విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రభుత్వ పథకాలన్నింటిలో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కి గ్యాస్ సిలిండర్ వంటి సేవలు అందిస్తున్నట్లు గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన నాసిరకం చీరలతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సిరిసిల్ల చేనేత కార్మికులతో నాణ్యమైన ఇందిరా మహిళ శక్తి చీరలను తయారు చేయించి మహిళలకు అందిస్తున్నట్లు రేణయ్య పేర్కొన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఈ చీరలు పంపిణీ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బొంత జగన్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జక్కా రామాంజనేయులు, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి చిట్టి గోరి రాజయ్య, సీనియర్ నాయకులు రాములు, రాజలింగం, కృష్ణ, ప్రశాంత్, మండల మహిళా సమాఖ్య కార్యదర్శి బాలమ్మ, గ్రామ బుక్ కీపర్ భాస్కర్, గుద్దటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి.




మాజీ డిప్యూటీ స్పీకర్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 25) ఈ నెల 29న నిర్వహించనున్న దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం పద్మాదేవేందర్ రెడ్డి పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, నియోజవర్గ ఇంచార్జి కంఠారెడ్డి. తిరుపతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ళ. మల్లికార్జున్ గౌడ్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి ,జిల్లా ముఖ్య నేతలతో సన్నాహక సమావేశ నిర్వహించారు.దీక్ష దివస్ రోజు నిర్వహించే కార్యక్రమాల గురించి నాయకులతో కలసి చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అన్నారు. తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరైందన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్రం మెడలు వంచిందన్నారు.ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు.అందుకే ఆరోజు ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అన్నారు. దీక్ష దివస్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. దీక్ష దివస్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించేందుకు జిల్లాలోని మాజీ చైర్మన్ లు , జెడ్పిటిసిలు,ఎంపీపీలు ,మున్సిపల్ కౌన్సిలర్ లు, మండలాల నాయకులు,మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, సభ్యులు కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా పెద్ద ఎత్తున హాజరుకావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మెదక్ పిఎసిఎస్, చైర్మన్ రెడ్డి,పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మెదక్, హవేలీఘనపూర్,శంకరంపేటఆర్ పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి పట్లోరి. రాజు,గంగుల.విష్ణువర్ధన్ రెడ్డి, పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి, జుబేర్ అహ్మద్,మాజీ కౌన్సిలర్లు విశ్వం, భీమరి. కిషోర్,ఆర్కే శ్రీనివాస్,మాయ.మల్లేశం,నార్సింగ్ మాజీ వైస్ ఎంపీపీ. సుజాత శంకర్,జిల్లాలోని వివిధ మండలాల నాయకులు,మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 25 )మనస్తాపంతో ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన మేరకు వివరాలు...గ్రామానికి చెందిన గడ్డమీది ఉమామహేశ్వర్(23) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఇతనికి భార్య దీపికతో గత కొన్ని రోజులుగా సంసార విషయంలో చిన్నపాటి గొడవలు జరుగుతున్నాయి.సోమవారం మధ్యాహ్నం సమయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది.అనంతరం ఇంట్లో నుండి మనస్తాపంతో బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టూ పక్కల వెతికారు మంగళవారం ఉదయం గ్రామంలోని ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని కనిపించాడు.పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తండ్రి వెంకటేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు దర్యాప్తు పేర్కొన్నారు.



### 42% బి సి రిజర్వేషన్లకు చట్టబద్రత కల్పించిన

# తరువాతనే ఎన్నికలు నిర్వహించాలి పద్మశాలి సంఘం డిమాండ్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం మంగళవారం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి కామరెడ్డిలో బిసి డిక్లరేషన్ ప్రకటించి ఎన్నికల్లో బీసీల ఓట్లతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ వందలసార్లు చట్టబద్ధంగా 42% బి సి రిజర్వేషన్లను కల్పిస్తామని 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మంత్రివర్గంలో రెండుసార్లు తీర్మానం కూడా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అణిచివేసేందుకు ప్రభుత్వం జీవో 46 ను తీసుకువచ్చిందని. శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించినది.బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 46 ను వెంటనే రద్దు చేయాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినది. బిసి రిజర్వేషన్లకు సంబంధించిన కేసు హైకోర్టు లో విచారణలో ఉండగానే 22% బి సి రిజర్వేషన్ల లో ఎన్నికలకు పోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం బీసీ సమాజానికి సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు . స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అన్యాయం చేసి అగ్రవర్ణాల వారికే ప్రాముఖ్యం ఇచ్చే కుట్రలో భాగమే ప్రభుత్వం 46 జీవో తీసుకువచ్చిందని ఈ సమావేశం ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పు పట్టినది తక్షణమే 46 జీవోను ప్రభుత్వం రద్దు చేసి ఎన్నికల కన్నా ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం ప్రకారం 42% బి సి రిజర్వేషన్లకు చట్టబద్రత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జిల్లా పద్మశాలి సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాం లేనియెడల అన్ని బీసీ సంఘాలతో పెద్ద ఎత్తున శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీల ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య , నాయకులు జంజిరాల నారాయణ, ఏ రాజేశం, డి లక్ష్మీనారాయణ, పి శ్రీనివాస్, అశోక్ వేముల, రాందాస్ , సిహెచ్ రామస్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:25 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం పంగవానికుంట గ్రామ వాస్తవ్యులు ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ అధ్యక్షులు నాశబోయిన వెంకటేశ్వర్లు -లక్ష్మమ్మ యొక్క కుమార్తె చి" ల"సౌ కార్తీక ముదిరాజ్ -శ్రీశైలం ముదిరాజ్ వివాహ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎన్ సీ ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ అంజనేయులు, సాగర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు వెలుగు రవి ముదిరాజ్, పెద్దవూర మండల సీనియర్ నాయకులు, యువ నాయకులు లక్ష్మణ్, మన్నెం కోటి,నాశబోయిన చామాంధర్ ముదిరాజ్ యువత మరియు పెద్దలు పాల్గొన్నారు

# హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామిని నమ్ముకుంటే కోరిన కోరికలు నెరవేరస్తాడు



చౌటుప్పల్ న్యూస్ :(ప్రజా గొంటుక) శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం చౌటుప్పల్ లో మంగళవారం రోజు అయ్యప్ప మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాదం వితరన మొగుదాల హర్షిని జన్మదినోత్సవం సందర్భంగా తల్లి తండ్రులు మొగుదాల సాహిత-రమేష్ గౌడ్, తేజశ్రీ అన్నప్రసాద వితరణ చేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం మా కుటుంబ సభ్యుల అదృష్టం కలియుగ ప్రత్యక్ష దైవం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామని నమ్ముకుంటే కోరిన కోరికలు నెరవేరుస్తాడు నిత్యం ప్రతి ఒక్కరు అయ్యప్ప నామస్మరణ చేయాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి,వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి గురుస్వామి,గురుస్వాములు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి కంచరకుంట్ల వెంకటరెడ్డి ఉప్పు ఆంజినేయులు,పెద్దగోని రమేష్ గౌడ్,సుక్క సుదర్శన్, మలిగె శ్రీను,తిరందాస్ జగన్నాథం,కుంటల శశికాంత్, పల్సం రాజేష్,పాశం కృష్ణ, బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి, కేతరాజు మహేష్ , కొండమడుగు శ్రావణ్,పెంబర్ల గణేష్,అమృతం అశోక్,అల్లి కృష్ణ,మంద విజయ్ రెడ్డి,ముమ్మడి నవీన్,జాజుల శివ,%ూ=జ% తేజశ్వర్,ఉప్పు సాయిదుర్గ జోగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



ప్రజా గొంతుక/ మల్యాల నవంబర్ 25 మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయానికి భక్తులు పోటెత్తారు మంగళవారం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు బేతాళ స్వామి ఆలయం రామాలయం దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు లడ్డూ ప్రసాదం కౌంటర్ దగ్గర అధిక సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షిస్తున్నారు




# ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ను అవమానించి ప్రోటోకాల్‌పాటించని అధికారులువెంటనేసస్పెండ్‌చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా. మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారంశ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పాలకుర్తి అంతర్గాం మండల కేంద్రాలలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో అధికార పార్టీ నేతల పేర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు, బిజెపి%-%టిఆర్ఎస్ ఎమ్మెల్సీలు అందరి పేర్లు ఆహ్వాన పత్రికలో ప్రదర్శించినా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పేరు ఉద్దేశపూర్వకంగా తొలగించడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాం అని పార్లమెంటు స్థాయిలో ప్రజల సమస్యలను నిరంతరం లేవనెత్తుతూ, 1,50,000 భారీ మెజార్టీతో గెలిచి ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దళిత నాయకుడిని కావాలనే అవమానించేందుకు ఈ చర్య చేపట్టారని పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని నాయకులు ఆరోపిస్తున్నారు.ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉంటూ, ప్రజా సమస్యలను పార్లమెంటులో ధైర్యంగా వినిపిస్తున్నారన్న అంశమే కొందరు నేతలకు అసూయగా మారింది.జిల్లాలో తమకంటే ఎక్కువ గుర్తింపు ఎంపీ వంశీకృష్ణ కి ఏర్పడుతుందనే భయంతోనే ఇలాంటి చర్యలు చేపడుతున్నారు" అని వారు మండిపడ్డారు. ఇటీవల కాళేశ్వరం పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో కూడా ఎంపీ ఫోటోను తొలగించడం,ఈఎస్ఐ హాస్పిటల్ పరిశీలన పర్యటనకు ఒక రోజు ముందే సమాచారం ఇచ్చినా అధికార యంత్రాంగం ఏ విధమైన ఏర్పాట్లు చేయకపోవడం,ఇలాంటి సంఘటనలు వరుసగా జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.దళితుడనే కారణంతోనా మా ఎంపీ గారిని అవమానిస్తారా? ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక ఏదో సమూహం చేసే కుట్రా? అగ్రవర్ణ అజమాయిషీ ఇంకా కొనసాగుతోందా?" అని ప్రశ్నించారు.ఈ పరిస్థితులను ప్రజల ముందుకు తీసుకువస్తూ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సుధమల హరికృష్ణ, తాజ్ బాబ,తోకల సురేష్,చిట్టి బాద్షా, అంజద్ ఖాన్,నల్ల రవి, తిరుపతి పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎన్ సీ ఎం ఫౌండేషన్ చైర్మన్.. నల్లగొండ ఆంజనేయులు





నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:25 శుభం పంక్షన్ హాల్ నందు పంగవానికుంట గ్రామానికి చెందిన నాగార్జునసాగర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నాశ బోయిన వెంకటేశ్వర్లు లక్ష్మమ్మ యొక్కకుమార్తె కార్తీక ముదిరాజ్ శ్రీశైలం ముదిరాజ్ వివాహ కార్యక్రమం24.11.2025 న ,పాల్గొన్న ఎన్ సీ ఎం ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు (డి ఈ ఈ)మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, బి ఎస్ పి జిల్లా అధ్యక్షులు రావులపాటి రవిశంకర్, ఏసురాజు నర్సింగ్ ,శ్రీను గౌడ్ ,బైరి నర్సింహా ,కాసుల అజయ్ పాల్గొనడం జరిగింది



## తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి

### కండువా కప్పి ఆహ్వానించిన తీన్మార్ మల్లన్న

చౌటుప్పల్ న్యూస్:(ప్రజా గొంతుక) యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి బీసీ నాయకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల కొరకు చేస్తున్న పోరాటానికి మద్దతుగా పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై హైదరాబాద్ కార్యాలయంలో మంగళవారం రోజున పార్టీ జిల్లా నాయకులు గట్టు మొగలయ్య ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న సమక్షంలో టిఆర్పి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ మాట్లాడుతూ రాబోయే సర్పంచ్ ఎన్నికలలో బీసీల నుండి యువత ఎక్కువగా మన పార్టీ నుండి పోటీ చేసి బీసీల రాజ్యాధికారానికి పునాదులు వేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు గట్టు మొగలయ్య ముదిరాజ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మురళి ముదిరాజ్, పార్టీలో చేరిన మండల నాయకులు కడ్తాల యాదగిరి రజక, ఆరూరి శివ, ఉడుగు మహేష్, దండుగుల రామకృష్ణ, ఎర్ర రాజు యాదవ్, బాలగోని శివ గౌడ్ వివిధ గ్రామాల బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలదారన చాలా పవిత్రమైనది





చౌటుప్పల్ న్యూస్:(ప్రజా గొంటుక) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప స్వాములకు నిత్య అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది,మంగళవారం రోజు16.వ.రోజు సందర్భంగాఅన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించినలిసిద్ధి వినాయక ట్రేడర్స్ జంగిలి మహేష్ ముదిరాజ్ - మానస. దంపతుల బాబు మిహిరాన్ పుట్టినరోజు సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించారు ఈ సందర్భంగా అన్న సంతర్పణ దాతలు మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణ నిర్వహించడం వారి పూర్వ జన్మ సుకృతం అని వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకుంటున్నారు.,ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా గౌడ్ సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్,మారగోని గణేష్ గౌడ్,స్వాములు పోల్దాస్ రాజు,చెరుకు రాము,వంగూరి శ్రీను,దాసరిమురళిస్వామి,చెవగొని గణేష్,మార్గం శేఖర్, బందారాపుశివగౌడ్,ఉష్కాగుల శ్రీశైలం,అందొజు సన్నిధ్ చారి,బోడిగే భానుగౌడ్ చెరుకు చైతన్న, చందుగౌడ్,తోర్పునూరి సాయి, సాయిలుగౌడ్,శివ ప్రసాద్ గౌడ్,కల్యాణ్ స్వామి మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి ఆలయం కమిటి మెంబెర్స్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు

### తెలిపిన తొండల గోపవరం గ్రామ ప్రజలు





ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం తొండల గోపవరం గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం ధూప దీప నైవేద్యం క్రింద ఎంపిక చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కి ధన్యవాదములుతొండల గోపవరం గ్రామంలో గత 150 సంవత్సరాలుగా అతి పురాతన దేవాలయంగా ఉన్నటువంటి అభయాంజనేయ స్వామి దేవాలయం ను ధూప దీప నైవేద్యం గా ఎండోమెంట్ నుండి అనుమతులు రావడానికి విశేష కృషి చేసిన మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ మల్లు భట్టి విక్రమార్కకి తొండల గోపవరం గ్రామ భక్తులు పెద్దలు మరియు మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలియజేసినారు ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ఎంతోకాలంగా గ్రామస్తులు సహకారంతో అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిత్య పూజలు జరుగుతుండేవి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండడంవల్ల గ్రామస్తులకు అది కష్టతరంగా మారుతున్న తరుణంలో భట్టి విక్రమార్క కృషితో నేడు ధూపదీప నైవేద్యం కింద ఆర్డర్ రావడం తో సంతోషం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు తొలి అభిషేకంగా మల్లు భట్టి విక్రమార్క కుటుంబానికి వేద పండితులు నరసింహామూర్తి ద్వారా అర్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇకమీదట నిత్య ధూప దీప నైవేద్యం కు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, మండల కిసాన్సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి ,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ ,గ్రామ పెద్దలు నల్లమల గాంధీ వాసిరెడ్డి రవికుమార్, వాసిరెడ్డి కోటేశ్వరావు వాసిరెడ్డి వెంకటరావ నల్లమల బాబురావు, నల్లమల రామ్మోహన్రావు, చేబ్రోలు కృష్ణ నరెడ్ల వెంకటరెడ్డి వి పిచ్చయ్య ఖమ్మంపాడు మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మువ్వా వెంకయ్య బాబు ములుగు బ్రహ్మచారి ,జంగాల వెంకటనారాయణ అంగడాల భాస్కర్ రావు బొబ్బిళ్ళ వీర్ల వెంకయ్య బోబ్బిళ్ళ రాంబాబు చేబ్రోలు లోకేష్ ,వాసిరెడ్డి సాయి మహిళా భక్తులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేయూత



చౌటుప్పల్ న్యూస్:(ప్రజా గొంతుక) చౌటుప్పల్ మున్సిపాలిటీ లక్కారం గ్రామానికి చెందిన రాచకొండ సంతోష్ చారి మృతి చెందారు, నిరుపేదైన సంతోష్ చారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు,దాతల సహాయంతో జమైన 1,20,435, ఒక లక్ష ఇరవై వేల నాలుగు వందల ముఫై ఐదు రూపాయలను,(100000) లక్ష రూపాయలను పిల్లల పేరు మీద బ్యాంక్ లో డిపాజిట్ చేసి డిపాజిట్ బాండ్ ను 20,435 ఇరవై వేల నాల్గువదల ముఫై ఐదు రూపాయల నగదు ను చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి స్థానిక మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్ వారి కుటుబ సభ్యులకు అందజేశారు .ఈ సందర్భంగా ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ మానవ సేవే మాధవసేవ అని, గ్రామం లోని పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు,ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, గుండె బోయిన రవికుమార్ యాదవ్, పాశం శ్రీనివాస్, రాచకొండ వేణు కుమార్,ఉదరి వెంకటేష్ మహాజన్,గోపన బోయిన మహేష్ యాదవ్, బద్రి బాలరాజు, ఎర్ర శంకర్, దోమాటి దయాకర్ రెడ్డి, పాశం రాజేష్, కడుపు ఉపేందర్ , గౌడుగు లింగస్వామి, గంటీల యాదయ్య, ఎర్ర శ్రీధర్,సంతోష్ చారి క్లాస్ మెంట్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,



## స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలి

46 జీవోను రద్దు చేయాలి పల్లగొర్ల మోదీరాందేవచౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక)స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని 46 జీవోను రద్దు చేయాలని నార్కట్పల్లి బస్టాండ్ నుండి నల్గొండ చౌరస్తా వరకు విద్యార్థులు నాయకులుతో మహార్యాలీగా వచ్చి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలు లో బిజెపి రాష్ట్ర నాయకులు ఓరుగంటి వంశీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్, ఎడ్ల మహాలింగం,కర్నాటి యాదగిరిలి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలి అది కాకుండా ఎలక్షన్లకు పోతే రాష్ట్రాన్ని అగ్నిగుండం చేసి పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు 79 ఏళ్ల స్వతంత్ర తెలంగాణలో బీసీలకు ఈ రాష్ట్రంలో స్వతంత్రం రాలేదు ఇంతవరకు ముఖ్యమంత్రిలు కాలేదు సరైన అంత స్థానంలో ఎమ్మెల్యేలు మంత్రులు కాలేదు ఇప్పుడు సర్పంచులు అయితే గిట్ల ఓరుస్తలేదంటే ఈ రాజ్యం అడవిక రాజ్యం రాజ్యంగబద్దంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన 46 జీవోను రద్దు చేయాలి,పార్టీలపరంగా రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదు రెండు రోజులలో ఎన్నికలు జరిపే విషయంపై నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఇలాంటి సందర్భంలో ఎట్టి పరిస్థితిలో చట్టబద్దంగానే ఎన్నికలు జరపాలని కోరారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లకు కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని బీసీ సంఘం మరియు అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఇందుకోసం బీసీ సంఘం మరియు అఖిలపక్ష నాయకులు అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయముకు రావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ “బంద్” కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చాయి. అదే విధంగా రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాయి. దీనికి రాజ్యాంగ బద్దత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, బీహార్ రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయి. కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. ఉద్యమాలు చేయలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు.ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు .రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-డి 6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది కావున అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెళ్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు అలాగే సుప్రీంకోర్టు అగ్ర కులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ నఅధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున చివరకు సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన - చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు.రిజర్వేషన్ల కేసులో 80 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు ఇది చాలా అన్యాయం అన్నారు. ఈ కేసు రాజ్యాంగపరంగా బలంగా యుంది. రాజ్యాంగంలోని 243-%ణ%-6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉంది. దీని ప్రకారం జీవో జారీ చేశారు.చట్ట ప్రకారమే జీవో విడుదల చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడి శాసనసభలో బీసీ బిల్లు పాసయింది. న్యాయపరంగా కూడా జీవోకు బలం ఉంది.మండల్ కమిషన్ కేసు సందర్భంగా 9 మంది జడ్జీల ధర్మాసనం తీర్పు ప్రకారం జనాభా లెక్కలు ఉంటే దానిని అనుగుణంగా రిజర్వేషన్లు పెంచవచ్చు అని తీర్పు చెప్పింది.ప్రత్యేకంగా డెడికేటెడ్ బీసీ కమిషన్ వేసే జనాభా లెక్కలు తీసి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు కృష్ణమూర్తి కేసులో తీర్పు చెప్పింది.ఉద్యమాన్ని ఉదృతం చేయాలని పిలుపు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉదృతం చేయాలని జిల్లా పట్టణా, మండలా కేంద్రాల్లో నిరాహార దీక్షలు, ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుంటే ఎలక్షన్లకు పోతే బీసీ చైర్మన్ రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చి పెద్ద ఎత్తున నిరసన చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తాం, బస్సులు దహనం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామని హెచ్చరించారు.ఈ భారీ ప్రదర్శనలలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోడీరాందేవ్,బిజెపి రాష్ట్ర నాయకులు ఓరుగంటి వంశీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్, ఎడ్ల మహాలింగం, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, నరేందర్ రెడ్డి, దాసరి కృష్ణ, ఉపేందర్, మణికంఠ భాస్కర్ ఉష్శ్రీ అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు



జగిత్యాల జిల్లా నవంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం తిరుమలపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం రోజున దండ్ల మమత శ్రీనివాస్ ల కుమారుడు భరత్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన అంగన్వాడీ టీచర్ కాశ హరిత చిన్నారితో కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%ొ%.రెండు సంవత్సరాల 6 నెలల పిల్లలనుండి ఆరు సంవత్సరాల వయస్సు వరకు గల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. వారికి సంబంధించిన అక్షరాభ్యాసం,అన్నప్రాసన, జన్మదిన వేడుకలను అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించుకుంటూ పిల్లలకు ఆటపాటలతో విద్యనందిస్తూ పిల్లల మెదడు పెరుగుదలకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి అందించే సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయా రమ ,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం26 నవంబర్2025

# సి ఐ పుట్టిన రోజున శివలీల ఫౌండేషన్, అమీర్ అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ...



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: నవంబర్:25 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలీయా పట్టణ సి. ఐ సతీష్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఒక కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు అందించటం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివలీల ఫౌండేషన్ కంబాల శివలీల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవాత దృక్పధం తో తమ కుటుంబ సభ్యుల పుట్టినరోజు మరియు,వివాహ వార్షికోత్సవ,సందర్భంగా ఎవరైనా,సమాజసేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు అమీర్ అలి ఫౌండేషన్ అమీర్ అలీ,గౌస్ బాబ సి. ఐ సతీష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# తల్లాడలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ..



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఇందిరమ్మ చీర సారె పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తల్లాడలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ దీపిక తాళ్లూరి భాగ్యలక్ష్మి స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశంతో మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు దగ్గుల నాగమణి, దగ్గుల వెంకటలక్ష్మి, పూలపల్లి కృష్ణవేణి, దగ్గుల చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కరెంట్ లైన్ల మార్పిడి కొరకు నిధులు మంజూరు మంత్రి అడ్లూరి

జగిత్యాల జిల్లా నవంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో ఇండ్ల పై నుండి వెళ్ళే కరెంట్ లైన్ల మార్పిడి కొరకు 4.03 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా అందులో భాగంగా గొల్లపల్లి మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామంలో మంగళవారం రోజున 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఇండ్ల పై నుండి వెళ్ళే కరెంట్ లైన్ల మార్పిడి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా లైన్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.అనంతరం మండలానికి చెందిన 60 లక్షల రూపాయల విలువ గల 60 కళ్యాణ లక్ష్మి చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు అదే విధంగా ఇందిరా మహిళ శక్తి చీరలను మహిళా సోదరీమణులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిన మంత్రి

జగిత్యాల జిల్లా నవంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీధర్మపురి నియోజకవర్గానికి ?2.78 కోట్లు రుణాలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెగడపల్లి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని ఆరు మండలాలకు మొత్తం ?2 కోట్లు 78 లక్షల విలువైన రుణాలు మంజూరు అయ్యాయి అని మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, అలాగే కొందరికి కళ్యాణలక్ష్మి చెక్కులును మంత్రి అందజేశారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై బీసీ సంఘాలు చేస్తున్న ఆందోళనల విషయంలో స్పందించారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల పెంపు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. బీసీ సంఘం నాయకుడు ఆర్.కృష్ణయ్యకు గౌరవం ఉన్నప్పటికీ, రిజర్వేషన్ల కోసం రాష్ట్రంలో కాకుండా దేశ రాజధాని ఢిల్లీలో పోరాటం చేస్తే కేంద్రంపై ఒత్తిడి సృష్టించగలమని, ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. ఢిల్లీలో జరిగే ఉద్యమాలకు ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు.రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలని కృష్ణయ్యకు మంత్రి పిలుపునిచ్చారు. అలాగే రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు బీసీ సంఘాలు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో అదికారులు ప్రజా ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల

# చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



ప్రజాగొంతుక( పాపన్నపేట నవంబర్ 25 ) పాపన్నపేట మండలం పొడ్చాన్ పల్లి రైతు వేదికలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులుమైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రైతుల పేదల పక్షపాత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రకాలుగా అభివృద్ధి సాధించేందుకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం, ఉచిత కరెంటు, వడ్డీ లేని రుణాలు ,ఇందిరా మహిళ శక్తి చీరలు,తదితర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నదని, వీటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు.మహిళలు ఒకేపనికి పరిమితం కాకుండా, అని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మహిళల పేరు మీదనే కల్యాణ లక్ష్మి, ఇందిర మహిళా శక్తి చీరల వంటి పథకాలు అందిస్తుందన్నదని తెలిపారు.అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు వడ్డీ లేని రుణాల రాయితీ కింద 30 కోట్ల 50 లక్షలు చెక్కును అందించడం జరిగింది అన్నారు ఈరోజు ప్రత్యేకంగా 11 వేల మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు 8.89 కోట్లు వడ్డీరాయితీ అందించామన్నారు మహాలక్ష్మి పథకం కింద 04 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయగా 100 కోట్ల రూపాయలు మహిళలు లబ్ధి పొందడం జరిగిందన్నారు. అలాగే గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ సౌకర్యం పై 28 కోట్ల 65 లక్షల రూపాయలు లబ్ధిదారుల జీరో అకౌంట్ లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఎంపీడీవో విష్ణువర్ధన్, ఎంపీ ఓ శ్రీశైలం ,ఏపీఎం రాజు, పాపన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్ , ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సందీప్ కుమార్ కు లుసియానా యూనివర్సిటీ లైఫ్ సైన్స్ డాక్టరేట్



హైదరాబాద్ నవంబర్ 25 ( ప్రజా గొంతుక )లుసియానా యూనివర్సిటీ సమాజ సేవలో చేసిన విలువైన సేవలు, మానవతా కార్యక్రమాలు ప్రజల సంక్షేమం కోసం చేసిన నిరంతర కృషిని గౌరవిస్తూ లైఫ్ సైన్స్ విభాగంలో గౌరవ డాక్టరేట్ ను కలకుర్తి సందీప్ కుమార్ కు ప్రదానం చేస్తున్నట్లు గర్వంగా ప్రకటించింది.ఈ గౌరవ పురస్కారాన్ని పురస్కరించుకొని నిర్వహించే డాక్టరేట్ ఫెలిసిటేషన్ కార్యక్రమండిసెంబర్ 28 న సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో మధ్యాహ్నం 2:00 గంటలకు ఉంటుంది.ఈ కార్యక్రమానికిగౌరవ అతిథులు, సమాజ సేవ నాయకులు, శ్రేయోభిలాషులను ప్రజలను ఈ ప్రత్యేక వేడుకకు హాజరుకావాలని ఆహ్వానిస్తున్నారు.ఈ విశిష్ట గౌరవాన్ని అందుకున్న డా. (హాన్.) సందీప్ కుమార్ కలకుర్తి కి అభినందనలు తెలియజేయడానికి అందరూ పాల్గొనవచ్చునని,ఈ గుర్తింపు యూత్‌కు, సామాజిక సేవకులకు, సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తుందని.లుసియానా యూనివర్సిటీనిర్వాహక కమిటీ ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది.

# సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి




ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అజాతశత్రువు కామ్రేడ్ సామినేని రామారావు హత్య జరిగి 26 రోజులు గడుస్తున్నప్పటికీ హంతకులను అరెస్టు చేయడంలో ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న అలసత్వాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో వేలాదిగా ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించడం జరిగింది. రామారావు హత్య జరిగి 26 నిమిషాలు గడవకముందే బట్టి విక్రమార్క సంతాప సందేశాన్ని పంపించారు. హంతకులని కఠినంగా శిక్షిస్తామని గాంభీరవాక్యాలు పలికి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేసిఅసలు హంతకులను కాపాడేందుకు జరిగిన హత్యపై తప్పుడు ప్రచారాలు చేసివ్యక్తిగత హత్యలని ఆర్థిక లావాదేవీలని కాలం వెళ్లదీస్తున్నారు. కాంగ్రెస్ రాజకీయ దురుద్దేశంతోనే స్థానిక కార్యకర్తలు రామారావు ని హత్య చేశారని రామారావు సతీమణి స్వరాజ్యం మరియు పాతర్లపాడు గ్రామస్తులు గొంతెత్తి మొత్తుకున్న పోలీస్ అధికారులను అటువైపు విచారణ చేయనీయకుండా అడ్డుకోవడం వల్ల అసలు అంతకులు దొరకటం లేదని సిపిఎం పార్టీ పదేపదే చెప్తా ఉంది. అయినా చిత్తశుద్ధితో పోలీస్ శాఖ విచారణ జరపటం లేదు విచారణ జరపకుండా డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క మరియు మల్లు నందినీల ఒత్తిడి మేరకే కేసు నిర్వీర్యం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్న విషయం నిజమే అని పరిస్థితులు తెలియజేస్తున్నాయి. ముమ్మాటికి సామినేని రామారావు హత్య రాజకీయ హత్య అని ఖమ్మం జిల్లాలోని అఖిల పక్ష రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో మొత్తుకుంటున్న అధికార బలంతో కేసును నీరు కార్చే కుట్ర జరుగుతుందని ఈ కుట్రను ఖమ్మం జిల్లా ప్రజలు సాగనివ్వరని హెచ్చరించారు. హత్య రాజకీయాలు సుఫారీ హత్యలు ఖమ్మం జిల్లాలో సాగనివ్వమని హెచ్చరించారు.



# సంక్షేమ వసతి గృహాల్లో డైట్ మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి

వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని రాంపూర్ గిరిజన ఆశ్రమ బాలికల హాస్టల్ ని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తూన్న ఆహారం ని పరిశీలించడం జరిగింది.అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్యం గురించి ఆరా తీయడం జరిగింది.ముఖ్యంగా వసతి గృహాల్లో ప్రభుత్వం నిర్దేశించిన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిచాలని సూచించడం జరిగింది.శీతాకాలంలో ఎలర్జీ సంబంద వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సబిత,హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాకి ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట ప్రభుత్వం ఇస్తామన్న నష్ట పరిహారం ఇప్పటివరకు ఇవ్వలేదు.తూఫాన్ వల్ల నష్ట పోయిన పత్తి,మొక్కజొన్న,వరి మరియు ఇతర పంటలకు అన్నింటికీ ఎకరాకు రూ,25 వేలు నష్ట పరిహారం అందించాలి. గతంలో కెసిఆర్ తూఫాన్ వచ్చిన వెంటనే నష్ట పరిహారం అందించారు బాకి ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలిబి ఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మోత తూఫాన్ వల్ల నష్ట పోయిన పంటలను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో మండల ఇన్చార్జి నామాల సత్యనారాయణ మాట్లాడుతూ మోత తూఫాన్ వల్ల మండలం లోనీ అన్నీ గ్రామాల్లో వరి,మొక్క జొన్న,పత్తి తదితర పంటలు విపరీతంగా నష్ట పోయాయని అట్టి అన్నీ పంటలను ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి ఎకరాకు రూ,25 వేలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ,10 వెలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క రైతుకు కూడ నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు.వెంటనే అధికారులు తూఫాన్ వల్ల నష్ట పోయిన అన్నీ పంటలను పరిశీలించి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.గతంలో తూఫాన్ వస్తె ఉగాది పండుగ రోజు తెలంగాణ తోలి ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటించి వెంటనే నష్ట పరిహారం రైతులకు అందించారని తెలిపారు.రైతులకు ప్రభుత్వం బోనస్ ఇస్తామని చెప్పి బోగస్ చేసిందని రైతులకు బాకీ ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి లు ఈర్ల నర్సింహారములు,మోతే జై పాల్ రెడ్డి,మోటురీ రవి,కోడారీ రవి,బండారి రమేష్,మాజీ సర్పంచ్ గొడిశాల రాంబాబు,మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి,లక్నేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పత్కాల కొమ్మలు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి,మండల యూత్ సహాయ కార్యదర్శి బుస శ్రీశైలం,నాగుర్లపల్లీ గ్రామ పార్టి అధ్యక్షుడు సోమర్తి రాజు,రాజులపాటి ఐలయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఐకెపికేంద్రాలను ప్రారంభించిన

## నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి నల్లబెల్లి మండలం నల్లబెల్లి మండల కేంద్రం గుండ్ల పహాడ్ గ్రామం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ ఈ కార్యక్రమం లో నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్ ఇస్తారు శేఖర్ కదురు కట్టయ్య యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు పూరషోత్తం సురేష్ నాయకులు బత్తిని మహేష్ గోవింద్ రంజిత్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన క్లస్టర్ ఇంచార్జి చెన్నూరి కిరణ్ కుమార్‌రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళ సంఘాలను ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చీరలు పంపిణీ చేస్తుందని కస్టర్ ఇన్చార్జి చెన్నూరి కిరణ్ రెడ్డి అన్నారు దుగొండి మండలం బంధంపల్లి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు రాబోయే రోజుల్లో మహిళలు అభివృద్ధి చెందే విధంగా మరిన్ని కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారుఈ కార్యక్రమంలో , మండల కాంగ్రెస్ నాయకులు విరాట్ , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాధ%శీ% రమేశ్ ,ఇందిరమ్మ కమిటి సభ్యులు బాపురావు , కార్తీక్ సీనియర్ నాయకులు రాజిరెడ్డి, సాంబరెడ్డీ, వెంకట్ రెడ్డి, సంజీవ రెడ్డి, సుధాకర్, అల్మిన్ రెడ్డి, బసాని రాజారెడ్డి, మర్రిరెడ్డి, అప్పయ్యా, శ్రీను, ప్రశాంత్, బుచ్చిరెడ్డి, పోషాలు, రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విక్రమ్,యూత్ కాంగ్రెస్ నాయకులు సందీప్,.నాగరాజు, సుమన్,పంచాయతి కార్యదర్శి , మహిళ సంఘాల వివో, సి ఎ గ్రామ మహిళలు పాల్గోన్నారు

# వరంగల్ రైతు డిక్లరేషన్ వెంటనే అమలు పరచాలి



రాణా ప్రతాప్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట వరంగల్ ఉమ్మడి జిల్లా రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో జాతీయ నాయకులు ,రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు ,కిసాన్ మోర్చా నాయకులు మరియు రైతులతో కలిసి పాల్గొన్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతుకాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే వెంటనే ఋణ మాఫీ కానీ రైతులకు వెంటనే 2 లక్షల ఋణ మాఫీ చేసి .ఎకారకు 15000 రూపాయల చొప్పున రైతు భరోసా డబ్బులు రైతులకు చెల్లించాలి.వరంగల్ రైతు డిక్లరేషన్ వెంటనే అమలు పరచాలి లేని యెడల పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడుతాం.అతి ముఖ్యంగా మా నర్సంపేట నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షంతో అనేక రైతుల పంటలకు తీవ్ర నష్టం జరిగింది,రాష్ట్ర వ్యాప్తంగా నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించి ,రాష్ట్రంలో ఫసల్ భీమా పథకాన్ని అమలు చెయ్యాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం



# ప్రభుత్వ సలహాదారులు వేం

## నరేందర్ రెడ్డిని కలిసిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 25 ( ప్రజా గొంతుక )మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు పరమేశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి,బండి రమేష్ , మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ పీసరి మహిపాల్ రెడ్డి.

# కరాటే కిక్స్ లో లీమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ లో గజ్వేల్ విద్యార్థులు




హైదరాబాద్ నవంబర్ 25 ( ప్రజా గొంతుక ) హైదరాబాద్ సరూర్ నగర్ లోని ఇండోర్ స్టేడియంలో విజన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో లీమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కిక్ ఛాలెంజ్ ను నిర్వహించారు.ఇందులో 1200 మంది పోటిదారులు పాల్గొని గతంలో రికార్డ్ అయినా రికార్డ్ ను బద్దలు కొట్టారు. మునుపటి రికార్డ్ ప్రకారం 7, 86,000. (ఏడు లక్షల ఎనబయ్యి ఆరు వేల కిక్స్) ను నమోదు చేశారు. కాగా ఈ సంవత్సరం జరిగిన కిక్స్ ఛాలెంజ్ ఫొటిలో 8,86,400 (ఎనిమిది లక్షల ఎనబయ్యే ఆరు వేల నాలుగు వందలు) నమోదు చేసి ప్రపంచ రికార్డ్ ను సాధించింది. ఈ పోటీలో గజ్వేల్ కు చెందిన రుద్రమదేవి చోటోకాన్ కరాటే అకాడమీ నుండి 14 మందికి చోటు దక్కింది. రామకృష్ణ, రఘురాం, అక్షిత, భవిజ్ఞ, రిషిక, రాంచరణ్, తారుణ్య, మైత్రి, శ్రావణి, మనోజ్, తనోజ్, అభిరామ్, అర్షవర్ధన్, శ్రీ హరిణి లీమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం సంపాదించారు. ఈ కరాటే పోటీ నిర్వాహకులు, కరాటే మాస్టర్ దూలం కృష్ణ ఆధ్వర్యంలో గజ్వేల్ లోని విద్యార్థులు పాల్గొని విజయం సాదించడం చాలా గర్వాంగ ఉందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మా విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చినందుకు గాను లీమ్కా బుక్ అఫ్ రికార్డ్ లో చోటు దక్కడం వారి కృషి, పట్టుదలే కారణం అన్నారు. మరెంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దాలన్నదే మా సంస్థ లక్ష్యం అన్నారు.



# అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కాంగ్రెస్ మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ చెన్నారావుపేటచెన్నారావుపేట మండలం బొడా మాణిక్యం తండా లో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు భూక్య నర్సు నాయక్ ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను మహిళలకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కార్యదర్శి మోహన్ నాయక్ పంపిణీ చేశారు..ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కార్యదర్శి భూక్య మోహన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మహిళలకు నాణ్యమైన చీరలను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీకార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆదేశాల మేరకు చీరల పంపిణీ చేశారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు.రాష్ట్రంలోని మహిళలను గౌరవించాలనే ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చేస్తున్నామని ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు వడ్డీ లేని రుణాలు అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహణ మహిళా శక్తి క్యాంటీన్ లు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పేదలకు తెల్ల రేషన్ కార్డులు సన్న బియ్యం ఇందిరమ్మ ఇళ్లు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన అన్నారు...ఈ కార్యక్రమంలో నాయకులు ఉమ్మడి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నాయక్ ధంజా నాయక్ సుమన్ నాయక్ వెంకట్ రవీందర్ రాజు మరియు సంఘం అధ్యక్షురాలు మహిళా సంఘం సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు

# కార్మిక చట్టాలను తుంగలో తొక్కిన కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ మంగళవారం ఆర్కే న్యూటెక్ గనిలో సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు కోడ్లను తీసుకొచ్చిన విధానాన్ని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపినారు అనంతరం లేబర్ కోడ్ యొక్క ప్రతులను దగ్ధం చేసినారు యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోనట్లయితే భవిష్యత్తులో ఢిల్లీ లో.వ్యవసాయ కార్మికులు చేసినటువంటి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని సింగరేణిలో కూడా భవిష్యత్తు కార్య చరణ రూపొందించుకొని నిరవధిక సమ్మెను కూడా చేయడానికి వెనుకాడేది లేదని కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు కొడ్ల చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కార్మిక సంఘాల జె ఏ సి నాయకులు కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేసినారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు తిరుపతి రెడ్డి, తిరుపతి, హనుమంతు, ఏఐటీయుసి నాయకులు అక్కపాక సంపత్ ఫిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, మర్రి సందీప్ కుమార్.సిఐటియు బ్రాంచ్ నాయకులు కస్తూరి చంద్రశేఖర్ ఫిట్ కార్యదర్శి పెరుక సదానందం టీబీజీకేఎస్. నాయకులు వెంగళ కుమారస్వామి ఫిట్ కార్యదర్శి జయపాల్ రెడ్డి, లాల కార్మికులు రంజిత్ నవీన్ గంగరాజు అనిల్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ

జగిత్యాల జిల్లా నవంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం రోజున పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మార్కెట్ కమిట్ చైర్మన్ భీమ సంతోష్ వైస్ చైర్మన్ పూరపాటి రాజిరెడ్డి చేసిన ఈ సందర్భంగా నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపడుచు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



# మహిళలు పురుషులతో సమానంగా గౌరవించబడాలి

కాంగ్రెస్ నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డిప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(నవంబర్ 25) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని ప్రగతి సింగారం గ్రామంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధి షేక్. గౌస్ ఆధ్వర్యంలో గ్రామ మహిళలతో "అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినం సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో సామాజిక ఆర్థిక రాజకీయ విద్యాపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని గృహహింస లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని మహిళలకు రక్షణ లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వీటన్నిటిని అరికట్టే ప్రయత్నంలో భాగంగా 1999 డిసెంబర్ 17వ ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానం చేసి నవంబర్ 25న అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినాన్ని స్త్రీల హక్కుల పరిరక్షణకై ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని మహిళలు పురుషులతో సమానంగా గౌరవింపబడాలని స్త్రీల అభ్యున్నతికి ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు మేధావులు మహిళల పక్షాన నిలువాలని అయన అన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనపల్లి రఘుపతిరెడ్డి మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ గౌరవింప బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అయన అన్నారు ప్రజ్వల్ సంస్థ మహిళల స్వయం ఉపాధికి కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుతుందని మహిళలు ఇట్టి అవకాశాన్ని ఉపయోగించు కోవాలని మహిళలు ఆర్థికంగా నీలదొక్కుకోవాలని అయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ఇంచార్జి మేనేజర్ భానుమతి,వైద్యుల ఆదిరెడ్డి,సుధాకర్ రెడ్డి,చిలువేరు మల్లేశం, గారు,రాజయ్య, మోరే శ్రీను, కోసరి కట్టయ్య,సందీప్ రెడ్డి,జెండర్ కమిటీ అధ్యక్షులు తాళ్ల తిరుపతి, గ్రామ మహిళలు బోయిని రమ్య,తాళ్ల పావని,మోరే పావని,తాళ్ల రాజేశ్వరి,మోరె రజిత,చిలుకల మమత, పెద్దిరెడ్డి మంజుల ఉమ మాదారం సరోజన, లోకలబొయిన శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి నూతన డిసిసి అధ్యక్షులు పి రఘునాథరెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా మంగళవారం నూతనంగా నియమితులైన డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ తో పార్టీ బలోపేతం, బూత్ స్థాయి నిర్మాణం, రాబోయే స్థానిక ఎన్నికల వ్యూహాలపై ఇద్దరూ పరస్పరం చర్చించుకున్నరూ. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేయడంలో పూర్తిస్థాయి కృషి చేస్తాను" అని రఘునాథ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ ప్రజల సమస్యలు, యువతకు అవకాశాలు, బలమైన కాంగ్రెస్ వ్యవస్థ నిర్మాణంలో కృషి చేయాలని ఎంపీ శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం26 నవంబర్2025

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి....ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మధిర పట్టణం దెందుకూరు రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. మధిర నియోజక వర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి. లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు. మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. 2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా డిఆర్డిఓ సన్యాసయ్య, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, మధిర మండల తహసీల్దారు రాంబాబు, మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు ఆత్మా కమిటి చైర్మెన్ కర్నాటి కోటేశ్వరరావు ఐలూరి వెంకటేశ్వర రెడ్డి సుధాకర్ చావా రామకృష్ణ రావు సూరం కిషోర్ రామకోటేశ్వరరావు మండల సమాఖ్య సభ్యులు మహిళలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నారు గూడెం నాలుగో సెంటర్ నందు ఈరోజు సిడిపిఓ ఎసిడిపీఓ సూపర్వైజర్ ఆకస్మిక తనికి

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామపంచాయతీలో అన్నారు గూడెం నాలుగో సెంటర్ నందు ఈరోజు సిడిపిఓ ఎసిడిపీఓ సూపర్వైజర్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంలో భాగంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లులకు సీజన్లో వచ్చే వ్యాధుల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ మరియు పిల్లల బరువులు తీసి వారు ఏ స్థాయిలో ఉన్నారు ఏ గ్రేడ్స్ లో ఉన్నారు. బరువు తక్కువగా ఉంటే %చీ=జ% కి ఎలా రిఫర్ చేయొచ్చు అక్కడ ఇచ్చే ఆహారం గురించి మరియు అంగన్వాడి సెంటర్లో బాలామృతం ప్లస్ ఎలా ఇవ్వాలి? ఎంత ఇవ్వాలి? దానివల్ల వచ్చే ప్రయోజనాలు ఏమిటి మరియు తల్లులకు మన ఇంటి ఆవరణంలో మనకు అనుకూలంగా ఉన్న ప్రదేశంలో ఆకుకూరలు కాయగూరలు పెరటిలో పెంచుకునే పండ్ల మొక్కలు ఎలా పెంచుకోవాలి అనే విషయం గురించి మరియు అంగన్వాడీ సెంటర్లో ఫ్రీ స్కూల్ విద్యా బోధన ఇంగ్లీష్ మీడియం నర్సరీ ఎల్కేజీ యూకేజీ పిల్లలకు ఇచ్చే వర్క్ బుక్స్ పిల్లలతో ఎలా రాయిస్తున్నారు తల్లులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి ఏసీడీపీఓ నవ్య రత్నమ్మ సూపర్వైజర్ సత్యవతి ఏఎన్ఎం విజయలక్ష్మి రాంబాయి పిల్లల తల్లులు పెద్దలు గ్రామస్తులు, ఆయా జ్యోతి పాల్గొన్నారు

# బిసి జెఏసి ఆధ్వర్యంలో నర్సంపేటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మ దహనం







ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జెఏసి వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మల దహనం కార్యక్రమంలో బీసీ జెఏసి వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయకుండా సర్పంచ్ ల ఎన్నికలకు వెళ్లడాన్ని నిరసిస్తూ రాష్ట్ర బిసి జెఏసి కమిటీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టి బొమ్మల దహనం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించిన తర్వాతనే ఏ ఎన్నికల నైనా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. జిఓ 46 తో బీసీ లను రాజకీయ సమాధి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జిఓ నెంబర్ 9 విడుదల చేసిన ప్రభుత్వంమే ఇప్పుడు జీవో నెంబర్ 46 ను విడుదల చేసి బీసీలకు ద్రోహం చేసిందని జీవో నెంబర్ 46 ను రద్దు చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై బీసీల పోరాటం ఆగదని బీసీ రిజర్వేషన్లను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని లేని పక్షంలో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు చీకటి ఒప్పందం తోనే ఆగ మేఘాలతో జీవో నెంబర్ 46 తీసుకొచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం రెడ్లను సర్పంచులుగా చేయడానికి అగ్రకుల నాయకులు బీసీలను రాజకీయంగా అణచివేయాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టం చేసే సందర్భంలో రెండు పార్టీలు ఇప్పుడు మాట మార్చి బీసీలకు ద్రోహాన్ని తలపెడుతున్నాయని సర్పంచులను సైతం రాష్ట్రంలో అగ్రకులాలకే కట్ట పెట్టాలనే కుట్రతోనే 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న బీసీలకు పోరాటాలు లేని కొత్త కాదని సాధించేవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను రద్దుచేసి రేపు జరగబోయే పార్లమెంటు శీతాకాల సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై పోరాడాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో భాగంగా బీసీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారని అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్, బీసీ రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, బిసి జేఏసీ వైస్ చైర్మన్ కడారి సురేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు విద్యాసాగర్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, దుగ్గొండి మండల నాయకులు దండు రాంబాబు ముదిరాజ్, కొలిపాక సుధాకర్, గౌరవ అధ్యక్షులు రామగిరి యాదగిరి స్వామి, బీసీ పవర్ రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్, బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ మండల కన్వీనర్ సంఘాల శివ, బీసీ పవర్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సంగినేని లకన్ ముదిరాజ్, జిల్లా కోఆర్డినేటర్ సునీల్, బీసీ నాయకులు శీరంశెట్టి రాజేందర్ పెరక, మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు

మహిళలకు స్థానిక ఎన్నికలలో అధిక సీట్లు ఎమ్మెల్యే జారె ప్రజా గొంతుక నవంబర్ 25 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి దమ్మపేట మండలం లో పట్వారిగూడెం గ్రామంలోని చెలికాని ఆదెమ్మ ఫంక్షన్ హాల్ నందు ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ వడ్డీలేని రుణాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు గ్రామీణ మహిళలు చిన్న వ్యాపారాలు స్వయం ఉపాధి రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అన్నివర్గాలకు ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా నియోజకవర్గంలో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించి 60 కి పైగా సర్పంచ్ స్థానాలను మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు.త్వరలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్యే గడ్డం వినోద్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మంగళవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ 2 కోట్లు 31 లక్షలు 12 వేల రూపాయల వడ్డీరహిత రుణాల చెక్కుల పంపిణీ చేసినారు మండలంలోని కన్నల రైతు వేదికలో, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా సబ్ కలెక్టర్ మనోజ్ , డి ఆర్ డి ఏ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ.మహిళలు బలపడితే కుటుంబం బలపడుతుంది కుటుంబం బలపడితే సమాజం అభివృద్ధి చెందుతుంది. అందుకనే తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి సమగ్ర ప్రోత్సాహక కార్యక్రమాలను తీసుకొస్తోంది.వడ్డీరహిత రుణాలే కాకుండా మహిళలకు పెట్రోల్ బంకుల కేటాయింపు మహిళా గ్రూపులకు బస్సుల కేటాయింపు చిన్న వ్యాపారాలు, సేవా కేంద్రాలు, స్టార్టప్‌లకు ప్రత్యేక సబ్సిడీలుఇవన్నీ మహిళలు ఆర్థికంగా ముందుకు సాగేందుకు, తమ కుటుంబాలకు ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రభుత్వం చేపడుతున్న చేపడుతుంది అని అన్నారు.బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రతి మహిళా సంఘం ఎదగాలి.అభివృద్ధి చెందాలి. అందుకోసం ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకం మీ దాకా చేరేలా నేను పని చేస్తాను. మీ అభ్యున్నతి మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు









# బింగి దొడ్డి గ్రామంలో కొత్త స్కూల్ ప్రారంభం

జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మండలం బింగిదొడ్డి గ్రామంలో మెగా కంపెనీ కేంద్ర ప్రభుత్వ వారి ఆధ్వర్యంలో కొత్త హైస్కూల్ ప్రారంభం పాత స్కూల్ శిథిలావస్థలో ఉన్నందున ప్రస్తు తానికి ఐదు గదులు మాత్రమే త్వరగా పూర్తిచేసి నేడు విద్యార్థిని విద్యార్థినిలను కొత్త తరగతి గదులలోకి ప్రవేశించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిజెపిఅయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు శివప్ప, టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ రాజు వెంకటన్న,మాజీ ఎంపిటిసి చిన్న రాముడు, మరియు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది.



# వెంకటాపురం విద్యుత్ శాఖ నూతన ఏడీఈ బాధ్యతలు స్వీకరించిన ఉమారావు

వెంకటాపురం నవంబర్ 25, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కి కొత్త అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ గా బి. ఉమారావు నియమితులయ్యారు. సోమవారం ఆయన విద్యుత్ శాఖ కార్యాలయం లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈ విభాగంలో ఏడీఈగా పనిచేసిన స్వామి రెడ్డి జనగాం కు బదిలీ అయ్యారు. కొత్త ఏడీఈగా బాధ్యతలు చేపట్టిన ఉమారావు గారి కి వెంకటాపురం, వాజేడు విభాగాల విద్యుత్ శాఖ ఏఈలు హనుమాన్ దాస్, హర్షద్, సిబ్బంది ఫరీద్, దిలీప్, ఫాష సహా రెండు మండలాల ఉద్యోగులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



చౌటుప్పల్ న్యూస్:(ప్రజా గొంతుక) పెద్దకాపర్తి గ్రామంలో ప్రగతి కాటన్ జీన్నింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,కావేరి కాటన్ జీన్నింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అక్కడికి రైతులు తీసుకవస్తున్న పత్తిలి ని సరిగ్గా తూకం పెట్టి రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమం లో ఏఎంసి సెక్రటరీ రవీందర్ ఏఎంసి డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ లు పాల్గొన్నారు.

# మిలిటెంట్ పోరాటాలకు సన్నద్ధం అవ్వాలి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్మిక వర్గానికి సీఐటీయూ 4వ జిల్లా మహాసభల పిలుపు!ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 25 / కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం మిలిటెంట్ పోరాటాలకు సన్నద్ధం కావాలని సీఐటీయూ సిఐటియు జిల్లా 4వ మహాసభలు పిలుపునిచ్చాయి. ఈ నెల 23, 24 తేదీల్లో మణుగూరు పారిశ్రామిక పట్టణ కేంద్రంలో జరిగిన ఈ మహాసభలు విజయవంతమయ్యాయని, ఇందులో పలు కీలక తీర్మానాలను ఆమోదించినట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే. బ్రహ్మాచారి తెలిపారు.సీఐటీయూ జిల్లా కార్యాలయం మంచి కంటి భవన్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో కే. బ్రహ్మాచారి, జిల్లా సహాయ కార్యదర్శులు కే. సత్య, భూక్య రమేష్, మాతంగి రాజేష్‌లు పాల్గొన్నారు.జిల్లాలోని కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై మహాసభలో విస్తృతంగా చర్చించి, భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేసినట్లు కే. బ్రహ్మాచారి వివరించారు. ముఖ్యంగా ఆమోదించిన తీర్మానాలు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్మిక వర్గానికి ఆరోగ్య సేవలు అందించేందుకు వెంటనే ఈఎస్ఐ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలి.జిల్లాలో ఉన్న స్థానిక పరిశ్రమల్లోనూ, ఇల్లందు నుండి గుండాల వరకు, మణుగూరు ప్రాంతంలో ఉన్న అపారమైన బొగ్గు నిల్వలను వినియోగించుకొని కొత్త బొగ్గు పరిశ్రమలను ఏర్పాటు చేయాలి. స్థానిక యువతకు ఉపాధి కల్పించాలి.నవభారత్ సంస్థ స్థానిక యువతకు కాకుండా ఇతర రాష్ట్రాల యువతకు పనులు అప్పగించడం మోసపూరితమని, వెంటనే స్థానిక యువతకు పర్మనెంట్, కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు కల్పించాలి. విద్యా సంస్థల సిబ్బందికి జీతాలు: విద్యాసంస్థల్లోని టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి గత 10 నెలల నుండి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలి. దీనికి కారణమైన ప్రైవేట్ ఏజెన్సీలను రద్దు చేసి, ప్రభుత్వమే బాధ్యత వహించి వారి వ్యక్తిగత ఖాతాల్లో వేతనాలు జమ చేయాలి. డైలీ వేజ్ కార్మికుల జీతాల తగ్గింపు సరికాదని, వారి వేతనాలు పెంచే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.బిల్డింగ్ రంగ కార్మికుల వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్‌పరం చేయడం వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతోందని, 360 కోట్లు దారి మళ్లించారని, తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఈ విషయంలో ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. జీతాలు పెంచకుండా, ఉద్యోగ భద్రత కల్పించకుండా, ఉన్న వేతనాలు తగ్గించి, పని గంటలు పెంచే ప్రయత్నం చేస్తే పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తాం," అని కే. బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నూతన జిల్లా కమిటీ ఎన్నిక:సీఐటీయూ 4వ జిల్లా మహాసభలలో 45 మందితో నూతన జిల్లా కమిటీని, 16 మందితో జిల్లా ఆఫీస్ బ్యారేర్స్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యవర్గం: జిల్లా అధ్యక్షులు: కే. బ్రహ్మాచారి జిల్లా ప్రధాన కార్యదర్శి: ఏజే రమేష్ కోశాధికారి: జి. పద్మఉపాధ్యక్షులు: పిట్టల అర్జున్, గద్దల శ్రీనివాస్, దొడ్డ రవికుమార్, బి. వెంకటరాజు, ఈసం వెంకటమ్మ.సహాయ కార్యదర్శులు: కే. సత్య, జీ. ధనలక్ష్మి, భూక్య రమేష్, విజయగిరి శ్రీనివాస్, వజ్జా సుశీల, బండారు శరత్, మాతంగి రాజేష్. ఎన్నికయ్యారు

# జయరాం కుటుంబ సభ్యులు పరామర్శించిన మాజీ జడ్పిటిసి బానోతు కొండ



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల కేంద్రంలోని వాటర్ ట్యాంక్ దగ్గర గల గిరిజన కాలనీలో గుగులోతు జయరాం (90) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బోనకల్ మండలం మాజీ జడ్పిటిసి బానోతు కొండ జయరాం పార్థివ దేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో.. తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి సత్యనారాయణ, సిపిఎం పార్టీ నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గుగులోతు నాగేశ్వరావు శ్రీనివాస రాథోడ్ బానోతు రాజు నాయక్ గుగులోతు శంకర్ లావుడియా గోపి గుగులోతు నరసింహారావు తదితరులు ఉన్నారు.

# బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ మోసం చేసింది.




బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి. ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 25 ) బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని బీసీలకు వివరించాలని పార్టీ శ్రేణులకు మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ళ మల్లికార్జున్ గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, పార్టీ నాయకులతో కలసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ 42% చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.ఈ రిజర్వేషన్ ప్రక్రియలో 20% కూడా సరైన పద్ధతిలో జరగలేదన్నారు. కామారెడ్డి డిక్లేషన్ మీటింగ్లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు రిజర్వేషన్ ప్రక్రియలో ఎస్సీ ఎస్టీ బీసీలకు ఇబ్బంది చేసి తీవ్రమైన అన్యాయం చేసిందని ఆరోపించారు.ఈ రిజర్వేషన్ ఏ రకంగా చేశారు ,ఏ కమిషన్ ద్వారా చేసారని వివరాలు బయట పెట్టాలన్నారు. కమిషన్ ఇచ్చిన రిపోర్టును ఎందుకు బయట పెట్టలేరని ప్రశ్నించారు. రిజర్వేషన్ ప్రక్రియ చేసిన వివరాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు. నిన్న వచ్చిన రిజర్వేషన్ సరైన పద్ధతిలో చేయలేరన్నారు. చేగుంట మండలం వల్లభాపూర్ గ్రామంలో ఒక బీసీ వార్డ్ మెంబర్ కూడా రిజర్వేషన్ రాలేదు అన్నారు. అదేవిధంగా శంకరంపేట్ మండలం రుద్రారం గ్రామంలో ఒక బీసీకి కూడా రిజర్వేషన్ వార్డ్ మెంబర్ రాలేదన్నారు. పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ఒక ఎస్సీ రిజర్వేషన్ వచ్చిందన్నారు , అదేవిధంగా కొత్త లింగాయపల్లి గ్రామంలో ఒక ఎస్సీ రిజర్వేషన్ మాత్రమే వచ్చింది, నర్సింగ్ మండలం జప్తిశివనూర్ గ్రామంలో ఒక బీసీ రిజర్వేషన్ వచ్చింది. ఈ రిజర్వేషన్ ప్రక్రియలో ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఆరోపణలు చేశారు. రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా అన్ని గ్రామాలలో సరైన పద్ధతిలో రిజర్వేషన్ జరగలేదు. ఏదో ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రిజర్వేషన్లు డిక్లర్ చేశారు. ప్రజలపై సిద్ధ శుద్ధి లేని ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఎస్సీ బీసీ ఎస్టీ తీవ్రమైన అన్యాయం చేసి ఏదో ఎన్నికలు పెడుతున్నామంటే పెడుతున్నారని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే బాధ్యత ప్రతీ నాయకుడిపైనా ఉందని, ప్రతీ గ్రామంలో నాయకులు తదుపరి కార్యాచరణపై సిద్ధంగా ఉండాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచనలిచ్చారు.ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో రేవంత్ ప్రభుత్వం అన్నివిధాలా వైఫల్యం చెందిందని విమర్శించారు.ఈ మీడియా సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు విశ్వం ఆర్కే శ్రీనివాస్ భీమరి కిషోర్,మాయ. మల్లేశం, మెదక్ మాజీ ఎంపీపీ కిష్టయ్య, మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట్ ఆర్, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు ఎం.అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,పట్లోరి. రాజు, విష్ణువర్ధన్ రెడ్డి,పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా సుబ్రహ్మణ్య షష్ఠి వ్రతాలు

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 25)సూర్యాపేట:మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో శ్రీ రామలింగేశ్వర సహత త్రీశక్తి ఆంజనేయ అయ్యప్ప స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో సర్వసుక్త హెూమం, ఆశ్లేష బలిపూజ, పాలకావడి, నగర సంకీర్తన వంటి హెూమాలు, మొట్టమొదటిసారిగా సుబ్రహ్మణ్యం స్వామి వ్రతాలు సామూహికంగా నిర్వహించారు. ఆలయ ఆవరణంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిశ్రద్ధలతో హెూమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అనంతుల గణేష్, ధర్మకర్తలు అనంతుల సూర్యనారాయణ, అనంతుల దుర్గాప్రసాద్, శ్రీనివాస్, సందీప్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు రెంటల్ సతీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలి.



మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 25) మంగళవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో నెలవారి నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎన్ డి పి ఎస్, సి ఎన్ బి డబ్ల్యూఎన్ డి పి ఎస్సి/ ఎస్టి, ఎన్ బి డబ్ల్యూ ఎస్టి%ం% మరియు మిస్సింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన మరియు వేగవంతమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు న్యాయం అందించడంలో ఏ ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. అత్యాచార మరియు పొక్సో కేసులలో నిర్ణీత గడువులలో దర్యాప్తు పూర్తి చేసి, దోషులను కోర్టు ముందు నిలపాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసి అమలు చేయాలని సూచిస్తూ, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు. ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ ఫ్రాడ్స్, ఫేక్ జాబ్ ఆఫర్లు, పెట్టుబడి మోసాలు వంటి వాటి గురించి ప్రజలకు అవగాహనా కల్పించాలని, గంజాయి, డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్ధాలను, మూఢనమ్మకాలను అరికట్టడంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో కళాబృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి కేసులో పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రధాన ప్రాంతాల్లో సమర్థవంతమైన కెమెరా పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, వారి కదలికలపై జాగ్రత్తగా నిఘా ఉంచాలని కూడా ఆదేశించారు. మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, అవసరమైతే లైసెన్సులు రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని, స్థానిక సంస్థల ఎన్నికల పట్ల అప్రమత్తంగా, నిబద్ధత తో ఎలాంటి గొడవలకు తావు లేకుండా జరిగేటట్లు సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని, స్పెషల్ లోక్ ఆదాలత్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని ప్రశంస పత్రం అందజేసి ఎస్పీ గారు అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్ గారు మరియు డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐ లు జర్జ్, రేణుక రెడ్డి, మహేష్, కృష్ణ మూర్తి, సందీప్ రెడ్డి, రంగా కృష్ణ, మరియు జిల్లా ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.




# పల్లెలలో ఇందిరమ్మ చీరల పంపిణీ

ప్రజా గొంతుక నవంబర్ 25 నరసరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండలం లో మూకమామిడి గ్రామపంచాయతీ లో ఇందిరామహిళ శక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళలందరికీ ఇందిరమ్మ ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం మొగరాలగుప్ప గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోంద్రు ప్రసాద్ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోంద్రు ప్రసాద్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీఠ వేస్తుదని హితాబు పలికారు.అర్హులైన వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అన్ని అందుతాయి,డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్న సందర్భంగా తెలంగాణ మహిళలు అందరూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని తెలియజేశారు.అలాగే రెండో విడతలో 18 సం లు నిండిన తెలంగాణ రాష్ట్ర ప్రతి ఇంటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు అందుతాయి అని తెలియపరిచారు.అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ఆదేశానుసారంగా ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరిగింది అని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళా గ్రూపుల గ్రామ దీపికి సోయం కృష్ణకుమారి,డ్వాక్రా గ్రూపుల లీడర్లు,గ్రూపు సభ్యులు గ్రామ మహిళలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం26 నవంబర్2025



# ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన గేటు ముందలే వెలసిన పాన్ డబ్బా....

నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజా/ గొంతుక న్యూస్: నవంబర్:25 నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలో వెళ్లే వాహనాలకు అడ్డంగా మారిన తడికల పాన్ డబ్బావాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిన ఆసుపత్రి గేటు ఆవరణ.నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్.అంబులెన్స్ మలుపుకు తీవ్ర ఇబ్బందిగా మారిన తడికల పాన్ షాప్.పలుమార్లు ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించిన తొలగించని వైనంమున్సిపాలిటీ అధికారుల అండదండలతోటే ఆస్పత్రికి అడ్డంగా కబ్జా చేసిన అడ్డ.ఉన్నతాధికారులు ప్రమాదకరంగా ప్రధాన గేటు ముందలే ఉన్న డబ్బాను తొలగించాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు




# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బూర్గు కృష్ణారెడ్డి పిలుపుచౌటుప్పల్ న్యూస్: (ప్రజా గొంతుక)చౌటుప్పల మండల కమిటీ సమావేశం కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు రాగిరి కిష్టయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా కృష్ణా రెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలో నీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని పార్టీ మండల నాయకత్వం శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులు ప్రజలు అత్యధిక స్థానాలను గెలిపించాలని మండల ప్రజలను కోరారు.గత 100 సంవత్సరాలు కలిగిన ఎర్ర జెండా చరిత్ర ఎర్రజెండా నాయకత్వాన అనేక ప్రజా పోరాటాలను నిర్వహించి ఐదు సంవత్సరాలు ఎంపీపీగా 25 సంవత్సరాలు సింగిల్ విండో చైర్మన్ గా నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కు ఉన్నదని అమరజీవి కందాల రంగారెడ్డి తిరందాసు గోపి రోడ అంజయ్య చింతల భూపాల్ రెడ్డి నాయకత్వం చౌటుప్పల్ మండలంలో పార్టీని బలోపేతం చేసిన కందాల రంగారెడ్డి తిరందాసు గోపి రోడ్డ అంజయ్య చింతల భూపాల్ రెడ్డి స్ఫూర్తితో పార్టీని ముందుకు తీసుకుపోవాలని సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కృష్ణారెడ్డి ప్రజలను కోరారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి తడక మోహన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు అంతటి అశోక్ ఆదిమూలం నందీశ్వర్ పల్లె మధు కృష్ణ పొట్ట శ్రీనివాస్ బోదాస్ వెంకటేష్, కొండే శ్రీశైలం ఎల్లమల్ల సంజీవ కొంతం సుశీల చెరుకు లక్ష్మమ్మ రోడ్డ సోని తదితరులు పాల్గొన్నారు.





# డిసిసి అధ్యక్షురాలు "లకావత్ ధన్వంతి","ఆంక్షా రెడ్డి" లను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్25::మద్దూరు:: జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి నూతన అధ్యక్షురాలుగా నియమితులైన "లకావత్ ధన్వంతీ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్" లను, మరియు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి నూతన అధ్యక్షురాలుగా నియమితులైన "తూముకుంట ఆంక్షా రెడ్డి" ను, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మరియు మాజీ ఎంపీపీ మఠం భద్రయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంపల కృష్ణారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి రవీందర్ గౌడ్ లు, మంగళవారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. విద్యార్థి విభాగం నుండి డిసిసి అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం గర్వకారణమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ మఠం భద్రయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ నవంబర్ 25 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలలో భువనగిరి శాసనసభ్యులు కుంభంఅనిల్ కుమార్ రెడ్డి ఈజిఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం ఎస్డిఎఫ్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో గతంలో ఎన్నడు లేని విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య నాయకులు చిట్టేడి జనార్దన్ రెడ్డి వెంకట్ పాపిరెడ్డిబోళ్ల శ్రీనివాస్ చెరుకు శివయ్యబుర్ర నరసింహ కాసుల వెంకన్న బత్తిని లింగయ్య సహదేవ్ సురేందర్ బత్తిని సత్యనారాయణ సుక్క ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

# మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను మహబూబ్ నగర్ జిల్లా అధికారి డి.జానకి, సందర్శన



మహమ్మదాబాద్ నవంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌ను మహబూబ్ నగర్ జిల్లా అధికారి డి .జానకి సందర్శించి విధుల నిర్వహణ, ప్రజల ఫిర్యాదుల స్వీకరణ మరియు ఫైల్స్ ప్రాసెస్‌పై సమగ్రంగా తనిఖీ చేశారు.సందర్శన సందర్భంగా ముందుగా స్టేషన్ సిబ్బందితో మాట్లాడి, ప్రతి ఒక్కరు ఏ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు, వారికి కేటాయించిన వీధుల్లో పహారా పనులు ఎలా చేస్తున్నారు అనే విషయాలను వివరంగా తెలుసుకున్నారు.స్టేషన్‌కు వచ్చిన దరఖాస్తుదారులను ఎలా ఆదరిస్తున్నారు, వారి సమస్యలను ఎంత వేగంగా పరిష్కరిస్తున్నారు, అలాగే రిజిస్టర్ ఫైల్స్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తున్నారా లేదా అన్న అంశాలను పరిశీలించారు.ప్రతి దరఖాస్తు రిసెప్షన్‌లో నమోదు చేసి, కేసు చేయాల్సిన వాటిపై వెంటనే కేసులు నమోదు చేయాలి, అనంతరం సీసీటీఎన్ఎస్‌లో సమయానికి అప్‌లోడ్ చేయడం తప్పనిసరి అని సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఆలస్యం లేకుండా, బాధితులకు ఇబ్బంది లేకుండా పనిచేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు.ముందున్న స్థానిక ఎన్నికల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, అప్రమత్తంగా ఉండాల్సిన విషయాలను సిబ్బందికి వివరించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, మహబూబ్నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ తనిఖీ ప్రజావేదిక





వలిగొండ నవంబర్ 25 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ మండల కేంద్రంలో మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పలు గ్రామాల ఉపాధి హామీ తనిఖీ బృందం ప్రజా వేదికలో గ్రామాల వారిగా అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు ఎంపీడీవో జలంధర్ రెడ్డి వివరాల ప్రకారం 15వ విడత సామాజిక తనిఖీ 24 25 సంవత్సరానికి మొత్తం అయిన ఖర్చు 4.4077894 ఇందులో కూలీలకు వేతన రూపంలో 42587430 మెటీరియల్ రూపంలో 1490464 ఖర్చులు వివరాలు వెల్లడించారు ప్రజా వేదికలో పాల్గొన్న అధికారులు ప్రిసైడింగ్ అధికారి సురేష్ అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్ రెడ్డిఅంబుడ్స్ మెన్ వీరమల్లు అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఆదిత్య వర్ధన్ ఏపీవో పరశురాములు ఎస్ఆర్పి నరేందర్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు



# కేతేపల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో మహిళలకుఇందిరమ్మచీరలుపంపిణీ

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఇందిరమ్మ చీర సారె పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తల్లాడలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ఉద్దేశంతో మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# నిబంధానలకి విరుద్ధంగా ఉన్న వైన్స్ షాప్ బెల్ట్ షాప్ లను తక్షణమే ఎత్తి వెయ్యాలి అని సీనియర్ తెలంగాణ ఉద్యమ నాయకులు తొండపు. రవి కుమార్ డిమాండ్

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు నివాసలు మరియు స్కూల్స్ కాలేజీల మసీద్ కి మధ్యలో ఉన్న వైన్స్ బెల్ట్ షాప్ లను తక్షణమే తీసివేయాలి డే అండ్ నైట్ మద్యం అమ్ముతున్న బెల్ట్ షాపుల యాజమాన్యం పై తక్షణమే చర్య తీసుకొవాలితల్లాడ మల్లారం విద్యుత్ సబ్ స్టేషన్ రోడ్ లో ఉన్న నివాస ప్రాంతంలోఅలాగేపాఠశాలలు,కళాశాలలుఆలయాలు,మసీదు,సమీపంలో వైన్ షాపు మరియు దాని ఎదురుగా అధిక లాభాల కోసం బెల్ట్ షాపులు కూడా పెట్టడమే కాక వైన్స్ వాళ్ళు కూడ గవర్నమెంట్ రూల్స్ ప్రకారం నడుచుకోకుండా అక్కడే సిట్టింగ్ ఏర్పాటు చేసి మద్యం సేవించడం వల్ల సమాజ భద్రత కు ముంపు వాటిల్లుతుంది.రోజు అక్కడే మద్యం సేవిస్తూ రోడ్డు పక్కన ఇళ్ల మధ్య కూర్చొని తాగే వాళ్ళు ఎక్కువ అవుతున్నారు. దాని వలన అనుచితంగా మాట్లాడటం, గోల చేయడం, బాటిల్స్ విసిరేయటం, తరచూ గొడవలకు పాల్పడటం, మహిళలు రోడ్లమీద నడుస్తూ వెళ్తుంటే అసభ్యంగా ప్రవర్తించడం జరుగుతుంది. స్కూల్స్ కాలేజీ విద్యార్థులపై వేధింపులు కొనసాగుతున్నాయి.బావి తరాల పౌరులు ఇలాంటి వ్యసనాలను చూడటం వలన వారి భవిష్యత్తు ఆగమయ్యే పరిస్థితి ఉంది.ఈ పరిస్థితుల వలన మహిళలు చిన్నపిల్లలు పెద్దలు ముఖ్యంగా విద్యార్థులు అక్కడ నివాసులు రోడ్లపై వెళ్లే వాళ్లు భయంతో నడిచి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. విద్యాసంస్థలు ప్రార్థన స్థలాలు నివాస ప్రాంతాల దగ్గర మద్యం దుకాణాలు ఏర్పాటు చేయరాదని ఎక్సేంజ్ నిబంధనలు స్పష్టంగా ఉన్నప్పటికీ ఆ నిబంధనలను ఉల్లంఘిస్తూ వైన్ షాప్ నడుస్తుంది. మరియు బెల్టు షాపులు కూడా ఇది ప్రజా భద్రతకు పూర్తిగా విరుద్ధం. కాబట్టి మా గ్రామ ప్రజలు శాంతియుత జీవనానికి పిల్లల భవిష్యత్తు ప్రజల భద్రతకు భంగం కలగుతుంది.నివాస ప్రాంతం వద్ద ఏర్పాటుచేసిన వైన్ షాపు మరియు బెల్టు షాపులను జన నివాసలకు దూరంగాబెల్ట్ షాపులను నిర్వహించుకోవాలని ప్రజలు నాయకులుకోరుతున్నారు.ప్రజా స్థలాల్లో కూర్చొని మద్యం సేవించడం పూర్తిగా నిషేధించవలెను. గ్రామ ప్రజల భద్రత మరియు ప్రశాంత వాతావరణ కల్పించవలెను. ఈ విషయంపై తల్లాడ మండల అధికారులు మరియు జిల్లా అధికార యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకొని స్కూల్స్ కాలేజీలు మసీద్ దగ్గర ఉన్న వైన్స్ షాప్,బెల్టు షాపులను తక్షణమే తీసివేయాలని కోరుచున్నారు.వీరి పట్ల చర్యలు తీసుకోకపోతే ప్రజా ఉద్యమం చేయ పట్టడం తప్పని పరిస్థితి అవుతుంది.



# మల్లన్నపేటజాతరసందర్భంగా భక్తుల భద్రత కోసం పోలీసుల బందోబస్తు




జగిత్యాల జిల్లా నవంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈరోజు గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో రేపటి నుండి ప్రారంభం కానున్న మల్లన్న దేవుని ఏడువారాలపాటు జరిగే జాతర ఉత్సవాల లో భాగంగా బందోబస్తు కి హాజరైన పోలీస్ సిబ్బందికి జగిత్యాల సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ డి. రఘు చందర్ ఆధ్వర్యంలో బ్రీఫింగ్ ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే జాతరకు వచ్చే ప్రజలకు వచ్చేటప్పుడు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని ,మితిమీరిన వేగంతో మరియు ఓవర్ లోడ్ తో వాహనాల్లో వెళ్లకూడదని సూచించినారు. అలాగే ప్రతి ఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరినారు. ఇట్టి కార్యక్రమానికి ధర్మపురి సిఐ ఏ. రామ్ నర్సింహారెడ్డి, గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి, ధర్మపురి ఎస్ఐ, వెల్గటూరు.ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది హాజరైనారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## హత్య రాజకీయాలను మానుకోవాలి

– మాజీ సర్పంచ్ మృతిపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి.– నిందితులు ఎవరున్నా సరే కఠిన చర్యలు తీసుకోవాలి.– మాజీ సర్పంచ్ చిన్న బీమరాయుడు కుటుంబాన్ని పరామర్శించిన..–ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా కె.టి. దొడ్డి:మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిన్న బీమ రాయుడు మృతి వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని నిందితులు ఎవరున్నా సరే చట్టప రమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని నడిగడ్డ హక్కుల పోరా ట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్లి డిమాండ్ చేశారు. ఈరోజు మాజీ సర్పంచ్ చిన్న బీమరాయుడు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, సుభాష్,గొర్ల తిమ్మప్ప, సుదర్శన్,విజయ్, తదితరులు పాల్గొన్నారు.



## మాక్ పార్లమెంటు నిర్వహించిన త్రివేణి విద్యార్థులు:-

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ పరిపాలన దక్షతను, విద్యార్థులకు అవగాహన ఇప్పించుట కొరకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా త్రివేణి పాఠశాలలో మాక్ పార్లమెంటును నిర్వహించినట్లు డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి మాతృభాషతోపాటుగా జీవనోపాధికి అవసరమైన ఆంగ్ల భాషను అజెండాగా తీసుకొని.. ఎగువ సభ దిగువ సభలను విద్యార్థినీ విద్యార్థుల చేత నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు.. తాము తీసుకున్న పాత్రలలో తమ నైపుణ్యతను ప్రదర్శించి పరవశింప చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి -త్రివేణి విద్యాసంస్థల అధిపతి వై వెంకటేశ్వరావు గారు, సి ఆర్ ఓ మురళీకృష్ణ గారు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ గారు, వైస్ ప్రిన్సిపల్ స్వప్న,ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ గారు, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ గారు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సోషల్ క్లబ్ మెంబర్స్, తదితరులు పాల్గొని.. హర్షధ్వానాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## నూతనంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/25అశ్వాపురం మండలంల. మొండికుంట గ్రామం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొంటూ, ధాన్యం కొనుగోలు విధానాన్ని పారదర్శకంగా అమలు చేయడం ద్వారా రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్రం గ్రామస్థాయిలో స్థాపించబడటం వల్ల, రైతులు మార్కెట్లకు దూరప్రయాణం చేయాల్సిన



అవసరం ఉండదని, ఖర్చులు కూడా తగ్గుతాయని తెలియపరిచారు.ఎమ్మెల్యే ప్రత్యేకంగా హితవు పలుకుతూరైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారుల చేతుల్లో మోసపోవద్దు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే మద్దతు ధరకు తమ పంటను విక్రయించాలి. రైతుల కష్టాన్ని దళారులు దుర్వినియోగం చేసుకోకుండా ప్రభుత్వం ప్రతి చర్య తీసుకుంటుంది" అని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే పేర్కొన్న ముఖ్యాంశాలు:ఈ కేంద్రంలో రైతులకు సకాలంలో తూకం, ధాన్యం రిజిస్ట్రేషన్, మరియు చెల్లింపులు అందించేలా వ్యవసాయ శాఖ పర్యవేక్షణ బలపరచబడింది. ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించే విధానాన్ని మరింత సులభతరం చేసి, రైతులకు అనుకూలంగా మారుస్తున్నారు. కనిష్ఠ మద్దతు ధర (ఎం ఎస్ పి) పై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, ప్రభుత్వం ప్రకటించిన ధరలకు మించిన నష్టం ఎవరూ రైతులకు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామస్థాయి అధికారులు రైతులతో సమన్వయం చేస్తూ, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక టీం పనిచేస్తుందని చెప్పారు. సన్న రకం ధాన్యానికి క్వింటాకి బోనస



## సర్పంచ్ ఎన్నికలకు బిజెపి ముఖ్య నాయకులు సమావేశం

గండీడ్ నవంబర్ 25 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల గండీడ్ బిజెపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బిజెపి తరఫున సర్పంచ్ కి పోటీ చేసే వ్యక్తులు సిద్ధంగా ఉన్నారు. ప్రతి ఒక్కరు గెలిసే విధంగా అందరం కలిసి కృషి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. గండీడ్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ మండలా అధ్యక్షులు మహిపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రభు నాయక్, జనరల్ సెక్రెటరీ లు కుడుముల రాజు, నరహరిరెడ్డి, ఉపాధ్యక్షులు మల్కయ్య, భద్రేశ్వర్, రఘు,కిసాన్ మోర్చా అధ్యక్షులు సంటెమ్ వెంకటయ్య, మోహన్ గౌడ్, సంగమేశ్వర్, గంగ్యా నాయక్ ,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ సీఎం రేవంత్ రెడ్డిని ఏకవచనం తో సంబోధించడం సరికాదు..

కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజంప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్), కోరుట్ల తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఏకవచనంతో సంబోధించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు.. కోరుట్ల పట్టణంలో మంగళవారం ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంత రాజం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని అన్నారు... ఎమ్మెల్యే సంజయ్ మీరు చదువుకున్నవారు, ఒక డాక్టర్ మీరు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని ఏకవచనంతో సంబోధించడం తగదు. మీయొక్క పదేళ్ళ పరిపాలన లో ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చారు.... ఈరోజు ఏ గ్రామంలో చూసినా ఇందిరమ్మ ఇళ్ల తో పండుగ వాతావరణం కనిపిస్తుంది.. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేసినటువంటి ఇల్లు ప్రొసీడింగ్స్ కాపీలను మీరు పంపిణీ చేస్తూ రేవంత్ రెడ్డి ని విమర్శించడం విడ్డూరం అని అన్నారు.. ఇకనైనా మీరు మాట్లాడే పద్ధతి మార్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని గంగ నర్సయ్య ,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ , అంబేద్కర్ యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ కొత్తూరు మధు,మరంపెల్లి ముత్తయ్య,మరంపెల్లి చిన్న ముత్తయ్య,బంగారు నాగరాజు, మోర్తాడి భరత్,మోర్తాడి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



## దగ్గుపాటి రాందాసుదశదినకర్మ లకు చలపాటిదంపతులుఆర్థికసహాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/25అశ్వాపురం మండలం మిట్ట గూడెం గ్రామందగ్గుపాటి రామదాసు అనారోగ్యంతో మృతి చెందినరు వారి కుటుంబం నిరుపేద కుటుంబం మిట్టగూడెం గ్రామస్తులైనచలపాటి దొరయ్య( బుజ్జి బాబు ) దంపతులు చలపాటి ఎంటర్ప్రైజెస్ అధినేత శశి మహిధర్ ( శశి బాబు) 5000 వేలు రూపాయలను ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు అదేవిధంగా మిట్టగూడెంలోని మరికొందరు గ్రామస్తులు, రైతులు వారి కుటుంబానికి బియ్యం నగదు వితరణగా అందజేశారు ఈ కార్యక్రమంలో చలపాటి దొరయ్య,(బుజ్జిబాబు) ఐతం సత్యనారాయణ, వాసిరెడ్డి రమేష్ బాబు, గంగవరపు సత్యనారాయణ, నీరుకొండ శశిధర్ (పోస్ట్ బాబ్జి), నీరుకోండ కీరణ్, సాయి ,మిట్టగూడెం గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానంలేదు ప్రజా సమస్యల పట్ల అవగాహనఅసలే లేదు



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానం లేదని ప్రజా సమస్యల పట్ల అవగాహన అసలే లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు అన్నారు కోరుట్లలో పత్రికా విలేకరులతో మాట్లాడుచు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా తాను తన కుటుంబ అవసరాలు తీర్చుకోగలిగానని హైదరాబాదులో రియల్ ఎస్టేట్ అభివృద్ధి గురించిప్రజలకు వివరించాలని అన్నారని కానీ కల్వకుంట్ల సంజయ్ కి అవగాహన లేక ఆవేశంతో రియల్ ఎస్టేట్ వ్యాపారిఅని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కించపరుస్తున్నాడని రియల్ ఎస్టేట్ వ్యాపారం అనేది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా దొంగ పాస్పోర్టులు సృష్టించి అక్రమంగా ప్రజలను విదేశాలకు పంపి మోసగించినట్లు కాదని అన్నారు స్థిరాస్తి వ్యాపారానికి చట్టబద్ధత ఉందని ఈ విషయంలో కూడా కనీస పరిజ్ఞానం లేకుండా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం శో చనీయమని అన్నారు కల్వకుంట సంజయ్ నిన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు ఎకరానికి 90 పైసల చొప్పున పరిశ్రమలకోసం ఇస్తున్నాడని వారికి పరిశ్రమలు అవసరమనికానీ తెలంగాణలో 6000 రూపాయలకు ఇస్తున్నాడు అని సంజయ్ చెప్పాడని సంజయ్ కి ఏ మాత్రం అవగాహన ఉందోదీనిని బట్టే అర్థమవుతుందని గతంలో బాలానగర్ జీడిమెట్ల తదితర ప్రాంతాలు పారిశ్రామిక వాడలుగా ఉన్నాయని హైదరాబాద్ అభివృద్ధి చెంది విస్తరణ జరిగిన నేపథ్యంలో పారిశ్రామిక వాడల్ని నగరానికి దూరంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కాలుష్య నియంత్రణ మండలి కానివ్వండి ఇతరత్రానిబంధన ల మేరకు ప్రభుత్వము ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశ్రామిక ప్రాంతాల్ని నగరానికి దూరంగా ఏర్పాటు చేయడంలో భాగంగా పరిశ్రమల్ని తరలిస్తారని చెప్పారు సంజయ్ కి ఏ మాత్రం అవగాహన లేకుండా విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాడని జువ్వడి కృష్ణారావు అన్నారుఎమ్మెల్యే సంజయ్ కి ఏ మాత్రం అవగాహన ఉందో ఆయన తనకు తానే చెప్పుకుంటున్నాడని అన్నారు మెట్టుపల్లి ఖాదీ ప్రతిష్టానికి సంబంధించిన భూములు జగిత్యాల జిల్లా పూడూరు గ్రామంలో దేశ స్వాతంత్ర పోరాట సమయంలో ఖాదీ బోర్డు కోసం కొనుగోలు చేసిన భూములు 10 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని నీ తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట విద్యాసాగర్ రావు కోటి రూపాయల పైచిలుకు కే మీ బంధువులకు అమ్మి వేశాడు అందులో ఎంత కమిషన్ తీసుకున్నారు అనేది జగమెరిగిన సత్యం దీనికి జవాబు చెప్పు సంజయ్ అని జువ్వాడి కృష్ణారావు అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోకాపేట ప్రాంతంలో 100 కోట్లకు ఎకరం భూమి కానీ నేడు అదే కోకాపేటలో 170 కోట్లకు ఎకరం అమ్ముడుపోయిందని 100కోట్లకంటే 70కోట్లు ఎక్కువ వచ్చాయని దీన్ని కూడా విమర్శించిన సంజయ్ కి ఏమాత్రం అవగాహనా ఉందొ ప్రజలకు అర్థం అవుతుంది అని కృష్ణారావు అన్నారు ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారం హైదరాబాదులో అభివృద్ధి చెందినట్టే కదా ఈ మాత్రం పరిజ్ఞానం లేకుండా ఆయన మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని జువ్వడి కృష్ణారావు అన్నారు



## జగిత్యాల డిసిసి అధ్యక్షులు కి ఘన సన్మానం

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల ఇటీవల డిసిసి అధ్యక్షుల నియామకంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్నికైన నందయ్య ను నియమించారు . మంగళవారం కోరుట్ల పట్టణ డీలర్ల పక్షాన ఆత్మీయ సన్మానం చేశారు . ఈ సందర్భంగా నందయ్యకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు . రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు . ఈ సన్మాన కార్యక్రమం లో అధ్యక్షులు జేరుపోతుల శంకర్, మగ్గిడి వెంకటి, ఎల్లంకి రమేష్, నూనె నవీన్, శ్రీపతి పరమేశ్వర్, గుడ్ల శ్రీనివాస్, ఆడెపు సతీష్, శ్రీమన్నారాయణ, తాటికొండ అశోక్, కుంచెం వెంకటేష్, ఇంతియాజ్ లు కోరుట్ల పట్టణ డీలర్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదివించాలి :దుబ్బాక ఎమ్మెల్యే కోత్త ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుకన్యూస్ సిద్ధిపేట జిల్లా ప్రతినిధి సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట- భూంపల్లి మండలం మోతే గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రేడ్డి ప్రీ ప్రైమరి తరగతులను ఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెక్కటయ్య గారితో కలసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో పిల్లలందరిని అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండిట్ పాఠశాలలో అదనపు గదుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వచ్చారు, దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, కొత్త రాజిరెడ్డి, కొరంపల్లి వేంకటరెడ్డి, చల్మెడ నర్సింలు మరియు పంచాయతీ సెక్రటరీ మమత అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు విఓఎలు భూపాల్, పావని, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తార, కార్యదర్శి బోరేం. రజిత,పాఠశాల ఉపాధ్యాయులు పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం26 నవంబర్2025

# కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణపై సమీక్షా సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 25 /కొత్తగూడెం: ఈ వార్షిక సంవత్సరం కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ లెవెల్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహణకు కొత్తగూడెం ఏరియాను నిర్ణయించిన నేపథ్యంలో, దీని ఏర్పాట్లపై 2025. నవంబర్ 25 మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది.సమావేశంలో ముఖ్యాంశాలుఈ టోర్నమెంట్ నవంబర్ 28, 29, 30 తేదీలలో కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్, రుద్రంపూర్ నందు నిర్వహించబడుతుంది. ఈ క్రీడా పోటీల నిర్వహణకు అనుమతులు ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. బలరాం, ఐఆర్ఎస్ కి జీఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోల్ ఇండియా లెవెల్ పోటీలను ప్రత్యేక శ్రద్ధతో, ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, తద్వారా భవిష్యత్తులో కూడా కొత్తగూడెం ఏరియాలో కోల్ ఇండియా లెవెల్ క్రీడా పోటీలను నిర్వహించుటకు అనుమతులు పొందేలా కృషి చేయాలని సంబంధిత అధికారులకు జీఎం ఎం. షాలేం రాజు ఆదేశించారు. ఈ సమావేశంలో టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు, వసతులు (గ్రౌండ్ ప్రిపరేషన్, క్రీడాకారులకు వసతి, భోజన వసతి, కబడ్డీ కోర్ట్ ప్రిపరేషన్), రాత్రిపూట నిర్వహణకు ఫ్లడ్ లైట్ సదుపాయం తదితర అంశాలపై వివిధ కమిటీ కన్వీనర్స్ తో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.పాల్గొన్న అధికారులుజీఎం ఛాంబర్ నందు జరిగిన ఈ సమావేశంలో జీఎం (పర్సనల్) జి.వి. కిరణ్ కుమార్, కార్పొరేట్ వెల్ఫేర్ వింగ్ మరియు స్పోర్ట్స్ అధికారులు, కొత్తగూడెం ఏరియా అధికారులు, వివిధ కమిటీ కన్వీనర్స్ పాల్గొన్నారు. ముఖ్య అధికారులు గావస్.ఓ టు జీఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డీజీఎం (ఈ&ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్ కార్పొరేట్ నుండి నుండి ఎజిఎం (పర్సనల్) కేశ నారాయణ డి.జి.ఎం (పర్సనల్) బి. శివకేశవరావు ,సీనియర్ పి.ఓ మజ్జి మురళి,ఫైనాన్స్ మేనేజర్ ఎం. రమేష్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంసీ పాస్లెట్తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రామ పంచాయతీ' ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం



అధికారులకు సెలవులు రద్దు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 25) పకడ్బందీగా ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో పకడ్బందీగా, ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు.ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీ.ఈ.ఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు.



# దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు

అక్బర్ పేట మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను గ్రామ మహిళలకు అందజేసిన అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామం ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మంతూరి బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఉక్కు మహిళ, భారతరత్న ఇందిరా గాంధీ గారి స్ఫూర్తితో ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలను అందజేస్తోందని అన్నారు. తెలంగాణ ఆడపడుచుల కోసం ప్రత్యేకంగా సారే కానుక అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో మన పోలీస్ స్టేషన్ సమైక్య మహిళా మండలి సి ఏ లు సిద్దిని బాల్ లింగవ్వ, సర్వేయ గారి రుక్మిణి, మహిళా సంఘం అధ్యక్షులు మంతూరి భాగ్య, ర్యాకం తారవ్వ, మొనగారి రాజమణి, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# "కెసిఆర్ కడితే రేవంత్ రెడ్డి కూల్చుతున్నాడు" హరీష్ రావు తీవ్ర విమర్శలు









ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం గుంపుల చెక్‌డ్యామ్‌ను సందర్శించిన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలతోనే ఇసుక మాఫియా రెచ్చిపోయి చెక్‌డ్యామ్‌లను బాంబులతో పేల్చేయడం రాష్ట్రంలో అసహ్యకర పరిస్థితులు నెలకొల్పిందని మండిపడ్డారు. 24 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను ధ్వంసం చేయడం వేలాది మంది రైతులపై ప్రత్యక్ష దాడి అని పేర్కొన్నారు. ఈ ఘటనతో దాదాపు 2000 ఎకరాలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి, వారివద్ద నుంచే నష్టపరిహారం వసూలు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.హరీష్ రావు మాట్లాడుతూ,"కెసిఆర్ కడితే రేవంత్ రెడ్డి కూల్చే పాలన వచ్చింది. రాష్ట్రంలో ఇసుక మాఫియా బెదిరిస్తూలను మించిపోయేలా వ్యవహరిస్తున్నా ప్రభుత్వం చేతులెత్తేసింది" అని ఘాటుగా విమర్శించారు. రైతులు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం హాస్యాస్పదమని అన్నారు. గతంలో హుస్నేన్‌మియా చెక్‌డ్యామ్ కూల్చివేతపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఈరోజు ఈ ప్రమాదం చోటుచేసుకునేదే కాదని వ్యాఖ్యానించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా ఇటువంటి దుష్టచర్యలు జరిగాయేమో అనే అనుమానాలు కలుగుతున్నాయని ఆయన చెప్పారు. రెండు పిల్లర్లు కుంగిపోయినా ఇప్పటి వరకు మరమ్మతులు చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అభివర్ణించారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇచ్చిన ఏదాదికి ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తామన్న హామీ పూర్తిగా ఫ్లాప్ అయిందని, రెండేళ్లు గడిచినా ఒక లక్ష ఎకరాలకు కూడా నీళ్లు అందలేదని ధ్వజమెత్తారు."కాళేశ్వరం కూలిపోయిందన్న రేవంత్ రెడ్డి మాటలే నిజమైతే మల్లన్నసాగర్ నుంచి 8,000 కోట్లు ఖర్చు చేసి మూసీ నదిలోకి నీళ్లు ఎలా తీసుకెళ్తారు?" అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని తక్షణమే కాపర్ డ్యామ్ నిర్మాణం ప్రారంభించి 2000 ఎకరాలకు నీరు అందించాలి అని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, రవిశంకర్, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, దాసరి మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ భరోసా : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 25 (ప్రజాగొంతుక) : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీకి చెందిన సంపత్ కుమార్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎం రిలీఫ్ ఫండ్%-%ఎల్ఓసి మంజూరి పత్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే గాంధీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద, నిరుపేద ప్రజలకు గొప్ప వరమని, అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా చికిత్స చేయించుకోలేని వారికి ఈ నిధి ఆపన్న హస్తంలా నిలుస్తుందని అన్నారు. ప్రజాక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కోసం అందించిన ఆర్థిక సహాయంపై బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్‌లో ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 25 (ప్రజాగొంతుక) : మాదాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ బాగ్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మంగళవారం జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో డ్రైనేజీ తరచూ పొంగి పొర్లడం, ఔట్‌లెట్ లేకపోవడం వల్ల రోడ్లపైకి మురుగు నీరు ప్రవహించడం, తద్వారా తీవ్ర అసౌకర్యాలు ఎదురవుతున్నాయని డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం కల్పించాలని ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించామని చెప్పారు. శ్రీ బాగ్ కాలనీ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. మ్యాన్‌హోల్ నుంచి మ్యాన్‌హోల్ వరకు పూడికను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఔట్‌లెట్ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని అవసరమున్నచోట మ్యాన్‌హోల్‌లను పునరుద్ధరించాలని, అసంపూర్తిగా ఉన్న డ్రైనేజ్ %ఆ% రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని, జలమండలి అధికారులకు ఆదేశించారు. అలాగే కాలనీలో మౌలిక వసతుల మెరుగుదలపై దృష్టి సారిస్తూ యూజీడీ నిర్మాణ పనులను చేపట్టి డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, వరదనీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటామని, మంచి నీటి సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. రోడ్లను దశల వారీగా పూర్తి స్థాయిలో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాబోతున్నట్టు చెప్పారు."ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే నాకు తెలియజేయండి. తప్పకుండా పరిష్కరిస్తాను. ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాను, ప్రజల అభివృద్ధి కోసం అండగా ఉంటాను" అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం శరత్ రెడ్డి, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మోహన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు....

ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎక్సైజ్ అధికారులు శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 25 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నూతనంగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు కావడంతో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ. లక్ష్మణ్ గౌడ్, ఎక్సైజ్ సిబ్బంది ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా కొండాపూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణ దిశగా ఎక్సైజ్ శాఖను మరింత బలోపేతం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారులు, సిబ్బంది రిక్రూట్మెంట్‌తో పాటు అవసరమైన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లను కూడా ప్రభుత్వం స్థాపిస్తోందని పేర్కొన్నారు. ఆదాయం కన్నా ప్రజల ఆరోగ్యం, భద్రత ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. డ్రగ్స్‌ను పూర్తిగా అరికట్టే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారి శ్రేయస్సు కోసం ఎక్సైజ్ శాఖ నిరంతరం కృషి చేయాలని సూచించారు.



# దుప్పి మాంసాన్ని దహనం చేసిన అటవి శాఖ అధికారులు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/25అశ్వాపురం: మండలంలోని మిట్టగూడెం గ్రామంలో గత మూడు రోజుల క్రితం దుప్పి మాంసంను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల వద్ద నుండి 10 కిలోల దుప్పి మాంసం ను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. దీంతో మంగళవారం అశ్వాపురం ఎఫ్ఆర్ఓ ఉపేందర్ ఆధ్వర్యంలో వెటర్నరీ డాక్టర్ షేక్ ఫర్హానా పంచనామ నిర్వహించి, అశ్వాపురం అటవీ ప్రాంతంలో స్వాధీనం చేసుకున్న మాంసంను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ ఉపేందర్ మాట్లాడుతూ దుప్పి తల, కాళ్లు పరీక్షల నిమిత్తం హైదరాబాదులోని సిసిఎంబి ల్యాబ్ కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ధనలక్ష్మి, బీట్ ఆఫీసర్లు సునీల్, వాణి తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణ, లా అండ్ ఆర్డర్‌పై ప్రత్యేక దృష్టి..పెద్దపల్లి డీసీపీ సుడిగాలి పర్యటన







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి జోన్ డీసీపీ భూక్యా రామ్ రెడ్డి గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్‌తో కలిసి గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలో సుడిగాలి పర్యటన చేపట్టారు. గోదావరిఖని 2 టౌన్, కమాన్‌పూర్, రామగిరి, మంథని, మంథని ముత్తారం పోలీస్‌స్టేషన్‌లను వరుసగా సందర్శించిన ఆయన స్టేషన్‌లలో నమోదైన కేసుల పురోగతి, అప్పగింతలు, పెండింగ్ ఫైళ్ళు, నేర పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ అంశాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు.ప్రజల జీవన విధానం, సమస్యలు, ముఖ్య ప్రాంతాలు, పరిశ్రమలు, సంస్థల భద్రత, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కూడా ప్రత్యేకంగా విచారణ చేశారు. సిబ్బంది పనితీరుతో పాటు వారి ప్రజాసేవ ధోరణి, స్టేషన్ పరిశుభ్రత, రికార్డు సంరక్షణ, రిసెప్షన్ విధులు, పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ కార్యకలాపాలు, డయల్100 స్పందన వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.సీసీ కెమెరాల పనితీరు, టెక్నికల్ లోపాలు, అవసరమైన అప్‌గ్రేడ్లపై సూచనలు జారీ చేసిన డీసీపీ, ప్రజాభద్రత కోసం ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి సమస్యలను నేరుగా తెలుసుకుని చట్టపరంగా వేగంగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రత పరిరక్షణ, నేరాల నియంత్రణలో అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు.డీసీపీ వెంట గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని సీఐ రాజు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# దేవుడు జన్మనిస్తాడు రక్తదాత పునర్జన్మని ఇస్తాడు...



ఫ్రెండ్స్ ఫౌండేషన్ టీం మిర్యాలగూడనల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:25 నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్యోతి హాస్పిటల్ లో రాములమ్మ అనే పేషెంట్ కు సర్జరీ కొరకు ఏ పాజిటివ్ రక్తం ఎమర్జెన్సీ కాగా మిత్రుడు పోకల సాయి హౌసింగ్ బోర్డ్ చిచ్చా బిర్యాని అన్నకి ఫోన్ చేసి చెప్పిన వెంటనే వచ్చి రక్తదానం చేయడం జరిగింది హృదయపూర్వక ధన్యవాదములు అన్నకి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి రక్తదానం చేయండి వారి ప్రాణాలను కాపాడండిదేవుడు జన్మనిస్తాడు రక్తదాత పునర్జన్మని ఇస్తాడు

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి



పినపాక పట్టి నగర్ బూర్గంపాడుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/25 బూర్గంపాడు మండలం.మేకల జ్యోతి.బతుకుదెరువు కోసం నడుపుకుంటున్న కిరాణా షాపు ఆమెకు శాపంగా మారింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం పినపాక పట్టినగరం గ్రామంలో స్థానికులను కంటితర పెట్టించింది మంగళవారం విద్యుత్ షాక్కు గురై మేకల రమాదేవి అనే మహిళ మృతి చెందింది పినపాక పట్టి నగర్ గ్రామానికి చెందిన మేకల రమాదేవి కిరాణా షాప్ నిర్వహిస్తున్నారు. యధావిధిగా వ్యాపార నిమిత్తం షాపు తెరిచేందుకు వెళ్లి షాపు డోర్ పట్టుకోగా అప్పటికే అందులో విద్యుత్తు ప్రవహించడంతో ఆమెకు ఊహించిన విధంగ షాక్ తగిలింది. విద్యుత్ షాక్ఆమె అక్కడికక్కడే విగతాజీవిగా మారారు ప్రమాదవశాత్తు జరిగిన విద్యు త్తు లీకేజీ కారణంగా కరెంటు సరఫరా అయి ఉంటుందనిఅనుమాని స్తున్నారు కళ్ళముందే రమాదేవి మరణించడం రోదనలు మిన్నంటాయి ఈ హఠాత్ మరణంతో గ్రామంలో విషాదాచాయలు అలుముకున్నాయి



# మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం."మండల మహిళ అధ్యక్షు రాలు గుండెగోని లలిత మల్లేశం"

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)నవంబర్25::మద్దూరు:: రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ప్రభుత్వ లక్ష్యమని, మహిళల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల మహిళా అధ్యక్షురాలు గుండెగోని లలిత మల్లేశం అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలలో "మహిళా ఉన్నతి..తెలంగాణ ప్రగతి" కార్యక్రమం కింద 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రేష్మ, జిల్లా సెక్రటరీ రాజేశ్వరి, చేర్యాల టౌన్ మహిళా ప్రెసిడెంట్ వంగ జయ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లలితా మల్లేశం మాట్లాడుతూ, ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని 'ఇందిరా మహిళా శక్తి' పేరిట చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి



నాయకత్వంలో ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వారు తెలియజేశారు. వాటిలో ముఖ్యమైనవి మహిళలకు ఆర్.టి.సి బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆర్.టి.సి బస్సులు కొనుగోలు చేసి అద్దెకు ఇవ్వడం ద్వారా ఆదాయ వనరుల కల్పన, ఇందిరమ్మ ఇండ్లు, వడ్డీ లేని రుణాలు, ఆర్థిక స్వావలంబన పథకాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా చేర్యాల టౌన్ మహిళా ప్రెసిడెంట్ వంగ జయ మాట్లాడుతు, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల గౌరవం పెంచేలా సిరిసిల్ల నేతకార్మికులు నేసిన నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తుందన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదిగే విధంగా సంకేతాన్నిచ్చేలా చీరలకు ఆకాశం రంగును రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తుందని, ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో, చేర్యాల మండల మహిళ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కొమురవెల్లి మండల మహిళ అధ్యక్షురాలు కనకలక్ష్మి. లు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదాల నివారణకు డిజిటల్ ట్రాఫిక్ పోలీస్ ఫ్లెక్సీ ఏర్పాటు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(నవంబర్ 25) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం క్రాస్ రోడ్ వద్ద వరుసగా ప్రమాదాలు జరుగుతుండడంతో పరకాల ఏసీపీ సతీష్ బాబు చొరవ తీసుకొని ప్రమాదాల నివారణకు చర్యలు వినూత్న చర్యలు చేపట్టారు హనుమకొండ నుండి పరకాల వెళ్లే హైవేకు కొత్తగట్టు సింగారం క్రాస్ రోడ్డు వద్ద రాత్రి వేళల్లో ప్రయాణ చోదకులకు కనువిప్పు కలిగేలా డిజిటల్ త్రీడి రేడియం తో చేపించిన త్రీడీ ట్రాఫిక్ పోలీస్ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు అనంతరం ఏసీపీ మాట్లాడుతూ రాత్రి వేళల్లో వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి, ఎందుకంటే ఈ సమయంలో పొగమంచు, తక్కువ వెలుతురు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మద్యం సేవించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవని తెలిపారు ఈ కార్యక్రమంలో శాయంపేట సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేశ్వర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రజకులు రాజకీయంగా ఎదగాలి



చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత పిలుపు ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్(నవంబర్ 25) :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మ కుంట చెరువు కట్ట వద్ద రజకుల ఆరాధ్య దేవత మండేలయ్య సీతాదేవి దేవాలయాన్ని గ్రామంలోని కుల పెద్దలు అందరి సహకరాలతో దేవాలయానీ నిర్మించారు దేవాలయం లోని ఈరోజు మొదటి పూజ అయిన గణపతి పూజను ను వేద పండితులు అయినా ఉప్పునూతల బ్రహ్మచారి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా పూజ ను చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత పూజను కుల సంఘ నాయకులతో కలిసి నిర్వహించారు అనంతరం చిట్యాల శ్వేత ఆమె మాట్లాడుతూ.ఆత్మకూరు మండలంలోని ఎక్కడ కూడా ఇలాంటి మడేల య్య దేవాలయాన్ని నిర్మించలేదని ఇట్టి దేవాలయం చాలా అద్భుతంగా ఉందని ఆమె కొనియాడారు కేవలం రజకులు వృత్తినే కాకుండా రజకులస్తులంటే బట్టలు ఉతకడమే కాదు కులవృత్తి కూడా నిర్వహించడం కాదు రజకులు రాజకీయాలు రాణించి వారి పిల్లలను ఉన్నత చదువులు చదివిపించి రజకులు అంటే సమాజానికి మార్గదర్శక నిలవాలని పిలుపునిచ్చారు కుల సంఘాల సమస్య ఉంటే తమ దృష్టికి తెస్తే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ద్వారా సమస్యలు పరిష్కరిస్తానని ఆమె కుల పెద్దలకు తెలిపారు గ్రామానికి వచ్చిన చిట్యాల శ్వేతను రజకుల సంఘాలు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు రాసమల్ల పోషాలు,కొత్తపెల్లి సారంగం, పరికరాల సారంగం, జల్లారపు రాజన్న ,దురిశెట్టి రాంబాబు, శనిగరం వీరన్న, శరబంధం యూత్ నాయకులు దురుశెట్టి శ్రవణ్,దురిశెట్టి రామకృష్ణ , గ్రామ మాజీ సర్పంచ్ సంగీత ఉడత మహేందర్ మాజీ ఎంపీటీసీ ఆర్షం వరుణ్ గాంధీ,వర్కింగ్ ప్రెసిడెంట్ నీల రాజు,రజక కుల సంఘ నాయకులు తదితలందరూ పాల్గొన్నారు.



# పెద్దపల్లిజిల్లాలోప్రీమెట్రిక్ దరఖాస్తుల వేగవంతం: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెండింగ్‌లో ఉన్న ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తులను డిసెంబర్ 31 లోపు పూర్తిచేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎస్సీ విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తుల పురోగతిపై హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో 5%-%10 తరగతులు చదివే ఎస్సీ విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల్లో 9%-%10 తరగతుల్లో చదివే ఎస్సీ విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్‌కు అర్హులని గుర్తుచేశారు. అర్హులైన ప్రతి విద్యార్థి దరఖాస్తు చేసుకునేలా పాఠశాల వారీగా పర్యవేక్షణను పెంచాలని సూచించారు.5%-%8 తరగతుల ఎస్సీ బాలికలకు సంవత్సరానికి రూ.1500, బాలురకు రూ.1000, 9%-%10 తరగతి బాల, బాలికలకు సంవత్సరానికి రూ.3500 స్కాలర్షిప్ అందిస్తోందని తెలిపారు.ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను డిసెంబర్ 31 లోపు పూర్తిస్థాయిలో సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హెడ్‌మాస్టర్లతో సమన్వయం చేసుకుంటూ బృందాలను ఏర్పాటు చేసి దరఖాస్తుల ప్రాసెస్‌ను వేగవంతం చేయాలని సూచించారు.విద్యార్థుల బయోమెట్రిక్ ఆథెంటికేషన్ పూర్తి చేసిన తర్వాత హార్డ్ కాపీలను ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో తప్పనిసరిగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.దరఖాస్తు చేయని ఎస్సీ విద్యార్థులకు వెంటనే సమాచారం అందించి, ఈరోజే %వశ్రీఖఅస్త్రుఋఖవజూఖ౦౦.ఎస్ప్రస్త.స్త్రశీజ.అఅ% ద్వారా దరఖాస్తు చేయేలా చూడాలని సూచించారు. చివరి విద్యార్థి వరకు బయోమెట్రిక్ పూర్తి చేయకపోతే నష్టపోవాల్సి ఉంటుందని ప్రత్యేకంగా పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం26 నవంబర్2025



## టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

ప్రధానమంత్రికి వినతిపత్రం అందజేత ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 25)సూర్యాపేట:23 ఆగస్టు 2010 కంటే ముందు నియమించబడిన ఉపాధ్యాయులకు టెట్ తప్పని సరి చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నుంచి పార్లమెంట్లో విద్యాహక్కు చట్టం సెక్షన్ 23ను సవరించడం ద్వారా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను మినహాయించాలని కోరుతూ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి నవంబర్ 25న భాగస్వామ్య ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినతిపత్రం అందించాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య, రాష్ట్ర ,జిల్లా, మండల బాధ్యులు ,ఉపాధ్యాయులు భారత ప్రధాన మంత్రి కి మెయిల్ ద్వారా వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె, యాకయ్య ,జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి,జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్ ,చిలక రమేష్, ధరావత్ లాలు ,పూర్వ జిల్లా కార్యదర్శులు సిహెచ్ వీరారెడ్డి , బి పాపిరెడ్డి,ఆర్ శ్రీను, బి ఆనంద్ ఎం వంశీ బి.దయాకర్ ,ఏ సీనయ్య ,ఎం యాదయ్య ,డి శ్రీనివాస్, కే రాఘవులుతదితరులు పాల్గొన్నారు

## మహమ్మద్ అయ్యుబ్ శుభాకాంక్షలు వెల్లువ



పిసిసి సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):కష్టపడ్డ కార్యకర్తలకు ఫలితం దక్కిందని నిదర్శనం ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల్లో భాగంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అయ్యుబ్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పదవి ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కో ఆర్డినేటర్ అడుప మహేష్ ఒక ప్రకటన లో కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ...ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ 2017 ముందు నుండి ఎవరైతే కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డారో వారికే ఫలితం దక్కుతుందని అనడం చాలా సంతోషకరంగా ఉందని కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపుని ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అనడం అదే దక్కిందని అన్నారు.ఏఐసీసీ,పిసిసి మంత్రులు ఎమ్మెల్యేలు గుర్తించి ఇవ్వడం చాలా హర్షకేతంగా ఉందని మహేష్ అన్నారు.

## ఓటిపి చెప్పారంటే మీ అకౌంట్ ఖాళీ



గుర్తు తెలియని నెంబర్లతో వచ్చే ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్లు, వాట్సాప్, ఇన్స్టాగ్రాం, ఫేస్బుక్లాంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రకటనలు, ఏపీకే ఫైల్ను నమ్మొద్దని.. పోలీసులు విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు.మంగళవారం మండల పరిధి ఏడుల్లా బయ్యారం క్రాస్ రోడ్డు లో ప్రజలకు ఏడుల్లా బయ్యారం పోలీస్ లు అవగాహన కల్పించారు.గుర్తు తెలియని వ్యక్తులకు( సైబర్ నేరగాళ్లు) మీ ఓటీపీ చెప్పారంటే ఎకౌంటు ఖాళీ అవుతుందని సూచించారు . ఎవరికి కూడా ఓటీపీ చెప్పొద్దని వారు వివరించారు.అత్యాశతో కొందరు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి మోసపోతున్నారు. ఆగంతకులు రోజుకో రకంగా అమాయకుల బలహీనతలే ఆసరాగా మభ్యపెడుతూ అందినకాడికి దోచుకుంటున్నారు.చరవాణికి వచ్చే ఏపీకే ఫైల్ను టచ్ చేస్తే చాలు చరవాణి హ్యాక్ కావడం, మన ఖాతాను నేరగాళ్లు లూటీ చేయడం జరిగిపోతోంది అని పోలీసులు తెలిపారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని పోలీసులు సూచించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

## పాఠశాల ప్రహరి గోడ , రహదారి పనులకు శంకుస్థాపం .

### అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం స్థానిక ఎమ్మెల్యే: పాయం వెంకటేశ్వర్లు..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/25అశ్వాపురం మండలం.గొందిగూడెం నియోజక వర్గం ప్రతినిది: మండలంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపం చేశారు. ముందుగా ఆయన నెల్లిపాక బంజరు లో గల జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్మించబోతున్న ప్రహరి గోడ నిర్మాణం కు శంకుస్థాపం చేశారు. అనంతరం గొందిగూడెం కొత్తూరు నుండి గుండ్లమడుగు వరకు 80లక్షల వ్యవం తో రహదారి పనులకు శంకుస్థాపం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కై కీలక అడుగులు వేస్తోందని ,తెలంగాణ విద్యారంగాన్ని బలోపేతం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ,రానున్న రోజుల్లో 570 కొత్తగా పాఠశాలలు నిర్మించి, 11000 వేల మంది ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పం తో ప్రభుత్వం ఉందని తెలిపారు.గత ప్రభుత్వం హయంలో పాలకులు దోసుకోవట పై శ్రద్ధ పాలన పై లేదని కాంగ్రెస్ ప్రజాపాలంలో రహదారులకు ప్రాముఖ్యత ఇచ్చి మారుమూల ప్రాంతాల్లో కూడా రహదారి ల పనులు చేపట్టి ప్రజల కు సౌకర్యంగా ఉండేలా చూస్తుందని తెలిపారు. నియోజక వర్గంలో మట్టి రోడ్డు అనేది లేకుండా చెయ్యటమే తన ముందున్న ముఖ్య బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మనిధర్, సిఐ జి.అశోక్ రెడ్డి, ఎంపీఓ ముత్యాల రావు, ఎంఇఓ వీరస్వామి, ఎఈ ప్రసాద్, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, తుక్కాని మధుసూదన్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, భూ రెడ్డి వెంకటరెడ్డి,

## పరికిచెరువు,ఆలయ భూముల కు సరిహద్దులను నిర్ణయించండి




కుత్బుల్లాపూర్ నవంబర్ 25 ( ప్రజా గొంతుక )కుత్బులాపూర్ మండలం గాజులరామారం జోన్ లోని పరికిచెరువు మరియు జగద్గిరిగుట్ట లో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేసి సరిహద్దులను నిర్ణయించి చుట్టూ ఫెన్సింగ్ వేయాలని కోరుతూ నిన్న సోమవారం రోజున హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు పరికిచెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు వినతి పత్రం ఇచ్చారు.పరికిచెరువు పరిరక్షణ కమిటీ నాయకులు ఉమా మహేష్, సాయి పంతుల, పవన్ , వంశీ లు హైడ్రా కమిషనర్ గారు రంగనాథ్ ను ప్రజావాణిలో కలిసి గతంలో పరికిచెరువు, ఆలయ భూములకు సంబంధించి అన్యాక్రాంతం కాకుండా హైడ్రాధికారులు చర్యలు తీసుకున్నారని దానివల్ల భూకబ్జాలు తగ్గిపోయినప్పటికీ, ఒకవేళ సరిహద్దులు నిర్ణయించకపోతే ఏదో ఒక రోజు వాటిని కూడా కబ్జాదారులు అమ్మేసే పరిస్థితి ఏర్పడుతుందని దానివల్ల పేద ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉంది కాబట్టి అలాంటి నష్టం జరగకుండా సరిహద్దులను నిర్ణయించి ఫెన్సింగ్ వేయాల్సిందిగా కోరారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి స్థానిక అధికారులకు ఫెన్సింగ్ వెయ్యడానికి చర్యలు చేపట్టాలని అక్కడే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు.

## స్థానికుల పాలనలో అభివృద్ధి అంతంత మాత్రమే



జోగన్ పల్లి బస్టాండ్

కోరుట్ల మండలం లోని చివరి గ్రామమైనటువంటి జోగన్ పల్లి గ్రామం సమస్యలకు నిలయంగా నిలిచింది... గత స్థానికుల పాలనలో అభివృద్ధి అంతంత మాత్రమే జరిగింది... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ గ్రామంలో అభివృద్ధి మాత్రం మేడిపండు లాగే మిగిలింది....గత కేసీఆర్ ప్రభుత్వం పల్లెలకు గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు పలు ప్రయోజనాలు ఆశిస్తూ ప్రభుత్వం ప్రకృతి వనాలకు శ్రీకారం చుట్టింది.ఒక్కో గ్రామంలో 2 వేల నుంచి 4వేల మొక్కలను నాటారు. దీనికోసం ఒక్కో ప్రకృతి వనానికి రూ.5 లక్షల నుంచి 7 లక్షల వరకు ఖర్చు చేశారు... కానీ జోగన్ పల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని, అదే కాకుండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల పక్కనే దీని నిర్మాణం చేపట్టడం విద్యార్థిని విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు....జోగన్ పల్లి గ్రామంలో గ్రామ నడి ఒడ్డున నాడు ఏర్పాటుచేసిన బంజరు దొడ్డి, నేడు నిరుపయోగంగా ఉంది “పశువుల బంజరు దొడ్డి” లో రోడ్లపై తిరుగుతూ, పంటలకు నష్టం కలిగిస్తున్న పశువులను అరికట్టడానికి వాటిని ఉంచేందుకు ఏర్పాటు చేసే తాత్కాలిక లేదా శాశ్వత స్థలం.కానీ నేడు పల్లెల్లో ఆధునిక యంత్రంగాలు పెరగడం వలన , పశువుల పెంపకం, వాటి ద్వారా వ్యవసాయం చేయడం చాలావరకు అంతరించిపోయాయి, కావున దానికి సంబంధించిన బంజర దొడ్డి స్థలాన్ని నిరుపయోగంగా ఉండకుండా దానిని వాడకంలోకి తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు..పల్లె దవాఖానాల ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంచడం, సాధారణ వైద్య సేవలు, మందులను అందించడం. గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాలను పల్లె దవాఖానాలుగా మార్చడం ద్వారా వైద్యుల సేవలు గ్రామాల్లోనే లభించేలా చూడటమే దీని లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడం. వైద్యులు, మందులు, ఇతర సాధారణ వైద్య సేవలను గ్రామాల్లోనే అందుబాటులో ఉంచడం. ఆరోగ్య ఉపకేంద్రాల స్థాయి నుంచి పల్లె దవాఖానా స్థాయికి వైద్య సేవలను మెరుగుపరచడం. పల్లె దవాఖానల నూతన సబ్సెంటర్ల కోసం ప్రతి సబ్-సెంటర్కు సుమారు ?16 లక్షల నుండి ?20 లక్షల వరకు భవన నిర్మాణానికి మంజూరు చేసినట్లు సమాచారం ఉంది .కానీ పాలకుల తీరుతో పల్లె దవాఖాన పూర్తి చేసుకున్నప్పటికీ ఇప్పటికీ వినియోగంలోకి రాకపోవడం, గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందకపోవడం పట్ల నాయకుల నిర్లక్ష్యమే ఉందని అన్నారు...జోగన్ పల్లి నుండి కల్లూరు లింక్ రోడ్ ను ప్రారంభిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు 26 ఆగస్టు 2023 శంకుస్థాపన చేశారు. మాజీ ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు మాట్లాడుతూ జోగన్ పల్లి గ్రామస్తుల కోరిక మేరకు కోటి రూపాయల వ్యయంతో జోగన్ పల్లి గ్రామం నుండి కల్లూరు వరకు లింక్ రోడ్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు.. వెను వెంటనే అప్పటి స్థానిక నాయకులు రోడ్డు పనులు ప్రారంభిస్తూ, ఫోటోలకు మాత్రమే పరిమితమయ్యే విధంగా చేసి, ఓట్లు దండుకున్నారే తప్ప, రోడ్డు పనులు గాలికి వదిలేసారని స్థానికులు గుసగుసలాడారు, ఈ విధంగా చేయడం వారి పరిపాలనకు అద్దం పట్టిందని దుయ్యబట్టారు.ప్రజల సౌకర్యం, నేర నియంత్రణ ఉపయోగపడే విధంగా పోలీస్ శాఖ విజ్ఞప్తి మేరకు నాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు వినియోగం అంతంత మాత్రమే జరిగింది... నాడు గ్రామంలో అభివృద్ధి పనుల కోసం ఏర్పాటు చేసిన నిధుల ద్వారా గ్రామంలో అన్ని కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది... సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారే తప్ప పర్యవేక్షణ గాలికి వదిలేస్తారు... వీటి ద్వారా లక్షల ప్రజాధనం దుర్వినియోగం అయింది ... వీటిని ఇప్పటికైనా వినియోగంలోకి తీసుకొచ్చి నిరంతరం గ్రామాన్ని సురక్షితంగా, నేర నియంత్రణలో ఉపయోగించుకోవాలని గ్రామ యువకులు కోరుతున్నారు...జోగన్ పల్లి బైపాస్ రోడ్ లో గల స్నాన ఘట్టం నిరుపయోగంగా ఉండడం వల్ల శిథిలావస్థకు చేరింది.. గత పాలకులు దీన్ని పట్టించుకోకుండా, వినియోగంలోకి తీసుకురాక మరుగున పడిపోయింది. ఇప్పటికీ ఎవరైనా మరణిస్తే వేరే ప్రాంతం నుంచి గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీళ్లు తెస్తున్నారు తప్ప, అందుబాటులో ఉన్న స్నాన ఘట్టాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు అన్నారు...జోగన్ పల్లి గ్రామంలో ఉన్నటువంటి బస్టాండ్ నేడు గ్రామ ప్రజలకు అందుబాటులో లేదని చెప్పాలి...గత కొన్ని సంవత్సరాలుగా బస్టాండ్ లో ఒక వృద్ధురాలు నివసించడం వలన, గ్రామ ప్రజలకు బస్టాండ్ అందుబాటులో లేకుండా పోయింది.. ఎప్పుడు రద్దీగా ఉండే బస్టాండ్, నేడు ఎండకైనా వానకైనా ఆరుబయటే గ్రామ ప్రజలు, మహిళలు ఉండాల్సిన పరిస్థితి ఉంది.. స్థానిక నాయకులు ఈ సమస్యపై దృష్టి సారించి ఆ వృద్ధురాలికి ప్రత్యేక ఏర్పాట్లు చేసి బస్టాండ్ జోగన్ పల్లి గ్రామ ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని మహిళలు కోరుతున్నారు...స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ అభ్యర్థులకు పెను సమస్యలు విసురుతుంది.. ఇకనైనా నాయకులు స్థానిక సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు..



జోగన్ పల్లి నుండి కల్లూరు లింక్ రోడ్